

నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

ఉత్తరాంధ్ర

సోమవారం 6-5-2024 పేజీలు6

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం | విజయనగరం శ్రీకాకుళం


## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి డా. ఎ.మల్లికార్జున పిలుపు



విశాఖపట్నం, మే 05, మేజర్‌న్యూస్: జిల్లాలోని ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి డా. ఎ.మల్లికార్జున జిల్లాలోని ఓటర్లకు పిలుపునిచ్చారు. జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఇతర జిల్లాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకునే కార్యక్రమం ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు, ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ఆదివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే జిల్లా , ఇతర జిల్లాల ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకనేందుకు అన్నిరకాల ఏర్పాట్లు చేశామన్నారు. ఏడు నియోజకవర్గాలకు సంబంధించి ఏడు కేంద్రాలను, ఇతర జిల్లాల ఉద్యోగులు వారి కేంద్రాన్ని తెలుసుకునేలా రిసెప్షన్ సెంటరును ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ఏ జిల్లా వారు ఏ గదికి వెళ్లాలనేది స్పష్టంగా తెలియజేసేలా పెద్ద పోస్టర్లను అతికించడం జరిగిందని, వేసవి దృష్ట్యా ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు షామియానా, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. ఈ నెల 5 నుంచి 8వ తేదీవరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కొన్ని శాఖలకు ప్రత్యేక తేదీలు కేటాయించామని, తద్వారా వారు వారికి కేటాయించిన రోజున వచ్చి ఓటుహక్కును వినియోగించుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. 7,8 తేదీల్లో హెూం ఓటింగ్ ప్రారంభం : ఈ నెల 7,8వ తేదీల్లో హెూం ఓటింగ్ కార్యక్రమం జరగనుందని, వాటికి సంబంధించిన ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయని అన్నారు. ఆ రెండు రోజుల్లో వినియోగించుకోలేకపోయిన వారికి 9వ తేదీన ప్రత్యేక అవకాశం కల్పించినట్లు స్పష్టం చేశారు. అలాగే ఈ నెల 13వ తేదీన ఉదయం 7.00గం.ల నుండి సాయంత్రం 6.00గం.ల వరకు పార్లమెంటు, శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించి పెద్దఎత్తున ఓటర్లు తరలివచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. గత ఎన్నికల్లో 66 శాతం ఓటింగ్ నమోదైందని, ఈ ఎన్నికల్లో 80 శాతం ఓటుహక్కును వినియోగించుకునేలా జిల్లాలో స్వీప్ కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించి ఓటర్లలో అవగాహన కల్పించినట్లు చెప్పారు. జిల్లాలో 1991 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 502 క్లిష్టమైన పోలింగ్ మిగతా 2లో

## అనకాపల్లిలో కడప రౌడీయిజం?

### వరుస దాడులతో రెచ్చిపోతున్న కడప



### -గత నెల చోడవరం, ఈ నెల మాడుగుల, రేపు ఎక్కడో?
### -భయందోళనలో అనకాపల్లి జిల్లా ప్రజలు

విశాఖపట్నం, మే 5, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్రలోని ప్రశాంతతకు మారుపేరుగా నిలిచిన అనకాపల్లి జిల్లాలో ఇటీవల కడప రౌడీల అరగెట్రంతో భయాందోళనలో బిక్కు బిక్కు మంటూ ప్రజలు జీవించాల్సిన పరిస్థితి నెలకొంది. కూటమి తరపున అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా కడప ప్రాంతానికి చెందిన సీఎం రమేష్ ను ప్రకటించిన నాటి నుండి అనకాపల్లి జిల్లాలో కడప ప్రాంతం నుంచి కిరాయి మనుషులను తీసుకువచ్చి పార్లమెంట్ నియోజకవర్గం అంతటా పహారా నిర్వహించడం ఈ ప్రాంత ప్రజలను భయాందోళనకు గురిచేస్తుంది. దానికి తోడు గత నేల 4 వ తేదిన చోడవరం ప్రాంతంలో ఒక టైల్స్ కంపెనీ పై జీఎస్టి అధికారులు తనిఖీలు నిర్వహించిన సమయంలో అనకాపల్లి కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ తన అనుచరులతో సహా అక్కడకి చేరుకొని ఆర్భాటం చేయడంతో అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు సీఎం రమేష్ పై ఐపిసి 353, 342, 506, 201, 143, 149 సెక్షన్ లో కింద కేసు నమోదు చేశారు. కాగా సరిగ్గా నెల రోజులు తరువాత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అనకాపల్లి వైఎస్ఆర్సీపీ ఎంపీ అభ్యర్థి మిగతా 2లో



## 'గవర' అంటే 'సుందరపు'నకు మంటే..!

### సొంత సామాజిక వర్గమే ముద్దు -సుందరపు తీరు





**అనకాపల్లి, మే 5, మేజర్‌న్యూస్:** రాజకీయ నాయకునికి అన్ని కులాలు, మతాలు సమానమే. ఏ ప్రజా ప్రతినిధి అయినా కులం కార్డు చూపి ఎన్నికల్లో గెలుపొందిన చరిత్ర జిల్లా లో ఇంతవరకూ లేదు. కానీ మన ఎలమంచిలి " సుందరపు " మాత్రం ఒక్క కులంను మాత్రమే నమ్ముకొని ఎన్నికల బరిలోకి దిగారట. మిగిలిన సామాజిక వర్గాల అవసరం ఈయనకు అవసరం లేదట. ఈయన స్వయంగా తన సామాజిక వర్గం అధికంగా ఉన్న గ్రామాలకు వెళ్లినపుడు ఇదే విషయం చెబుతుంటారు. ఈయన పిచ్చి కాకుంటే సొంత సామాజిక వర్గం అయితే ఓట్లు వేసేస్తారా? అలా అయితే కన్నబాబు మూడు సార్లు ఎలా గెలవగలిగారు. మరి తమరెందుకు ఓడిపోయారు ? బరిలో నిలుచున్న అభ్యర్థుల గుణ గణాలను పరిశీలిస్తారు. అభివృద్ధి చేయగలడా అన్న కోణంలో ఆలోచించి ఓటు వేస్తారు. ఎమ్మెల్యేద్ధి మిగతా 2లో

## ఉత్తరాన ఉదయించే.. రా'రాజు'..!



(మేజర్‌న్యూస్ ప్రతినిధి-విశాఖపట్నం)

ఎమ్మెల్యేగా ఎన్నిక కాకుండానే అధికార ఎమ్మెల్యేగా ఆ నియోజక వర్గ ప్రజలకు సుపరిచితులు. ఆ పార్టీ అధినేత పిలుపునందుకుని ఏ బాధ్యత అప్పగించినా సక్సెస్ చేసే ధైర్యశాలి. ఆయనే ఉత్తరాన ఉదయించే రారాజుగా పిలుచుకుంటున్న ఉత్తర నియోజక వర్గ వైసీపీ అభ్యర్థి కేకే రాజు. గత అయిదేళ్ల కాలంలో ఎమ్మెల్యేగా నియోజక వర్గం ప్రజలందరికీ నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలందించిన మానవతామూర్తి. ప్రజలతో ఎన్నికైన ఎమ్మెల్యే ఉండగా ఆయన అవసరం ఏ మాత్రం నియోజక ప్రజలకు రాకుండా నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ అధికారిక కార్యక్రమాలను చక్కబెట్టేయడంలో ఘనాపాఠి కేకే రాజు. ఎమ్మెల్యేగా కాకుండానే రూ. కోట్లాది అభివృద్ది పనులకు నియోజక వర్గం వేదికగా చేపట్టడంతో ఎమ్మెల్యే అయితే ఇంకెన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారనే దానిపై నియోజక వర్గ ప్రజలు ఇప్పుడు మరింత ఆశ పెట్టుకుంటున్నారు. ఆయన విజయావకాశాలపై నిరంతరం చర్చించుకుంటున్నారు. త్వరలో కాబోయే ఎమ్మెల్యేగా ఆరాధిస్తున్నారు. అందుకే ఆయన ఏ ప్రాంతానికి ప్రచారానికి వెళ్లినా హారతులతో మహిళామణులు స్వాగతం పలుకుతున్నారంటే ఆయన విజయావకాశాలపై చర్చ ఏ మాత్రం అవసరం లేదన్నది తేటతెల్లమవుతోంది.

**గెలిచినట్టే గెలిచి ఓటమి..!**

గత సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తర నియోజక వర్గం నుంచి పోటీ చేసిన కేకే రాజు అన్ని రౌండ్లలోనూ ఆధిపత్యాన్ని చూపారు. రాష్ట్ర మంతా వైసీపీ గాలి వీస్తుంటే...విశాఖ నగరాన ఉన్న ఉత్తర నియోజక వర్గంలోనూ కేకే రాజు విజయం ఖాయమనుకున్నారు. కానీ ఎట్టకేలకు 1.1 శాతం ఓట్ల తేడాతో ఆ ఎన్నికల్లో ఓటమి చెందారు. టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావుపై కేవలం 1944 ఓట్ల తేడాతోనే కేకే రాజు ఓటమి పాలయ్యారు. ఆ ఎన్నికల్లో మొత్తానికి ఓటమి చవి చూసినా గత అయిదేళ్ల కాలంలో ఆయన ఎక్కడా నిరుత్సాహ పడలేదు. నమ్ముకున్న ప్రజలను ఏనాడూ వీడలేదు. కరోనా కష్టకాలం నుంచీ ఆయన నియోజక వర్గ ప్రజలకు చేయి అందిస్తూనే ఉన్నారు. నిత్యం ప్రజల్లోనే తిరుగుతూ ఓ చేత్తో ప్రజా సంక్షేమాన్ని...మరో చేత్తో నియోజక వర్గ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఏపీ ప్రభుత్వం కూడా కేకే రాజు చేసిన సిఫార్సులకు చకచకా ఆమోదించడంతో ఆయన అనుకున్న పనులన్నీ వేగంగా చేపట్టగలిగారు.

**పదేళ్లుగా తప్పు చేసామనుకుంటున్న ఓటర్లు..!**

గత పదేళ్లుగా ఉత్తర నియోజక వర్గంలో ఓటర్ల తీర్పుకు వ్యతిరేకంగా అభివృద్ధి జరుగుతోంది. అక్కడి ప్రజలు కోరుకునేది ఒకటైతే రాజ్యం ఏలేది మరొకరిగా చరిత్రకెక్కారు. 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన బీజేపీ అభ్యర్థి పి. విష్ణుకుమార్ రాజు అధికారంలో ఉండగా ఆయన సొంత వ్యాపారాలు చేసుకోవడమే తప్పా ఏనాడూ నియోజక వర్గ అభివృద్దిని పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికులు మండిపడుతున్నారు. బీజేఎల్పీ లీడర్‌గా నిరంతరం రాజకీయాల్లో ఉంటూ నియోజక వర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని అందుకే 2019 ఎన్నికల్లో గట్టిగా బుద్ది చెప్పడంతో నాలుగో స్థానానికి ఆయన ఓట్లు పడిపోయాయని అంటున్నారు. విష్ణుకుమార్ రాజు సంగతి అటుంచితే 2019 ఎన్నికల్లో గంటా శ్రీనివాసరావు స్వల్ప మిగతా 2లో

## వైసీపీ ద్వితీయ శ్రేణి నేతలపై టీడీపీ గాలం

### ఒక్కొక్కరు పార్టీని వీడుతున్న వైనం
### కాపాడుకునే పనిలో నాయకుల పాట్లు



**పార్వతీపురం, మే 5, మేజర్‌న్యూస్:** ఉగాది పచ్చడి మాదిరి పార్వతిపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మారింది. పచ్చడిలో తీపి, చేదు కలయికల సమ్మేళనంగా ఉన్నట్లు విపక్ష పార్టీల నుండి చోటామోటా నాయకులు, కుటుంబాలు అధికార వైసీపీలో చేరుతున్నారు అన్న సంతోషం రోజులు గడవక ముందే ఆ పార్టీకి చెందిన ఓట్ బ్యాంక్, ఫాలోయింగ్ ఉన్న ముఖ్యమైన ద్వితీయ శ్రేణి నేతలు పార్టీని వీడి టిడిపిలో చేరుతుండడంతో తలలు పట్టుకోవడం అధికార పార్టీ నాయకుల వంతు అవుతుంది. ఇప్పటికే ఎమ్మార్ నగరం సర్పంచ్, పెద్ద బండపల్లి కి చెందిన ముఖ్య నాయకులు మండల ఫకీర్ నాయుడుతో పాటు గ్రామంలోని ఎక్కువ కుటుంబాలు కలిగిన సామాజిక వర్గ పెద్దలు టిడిపిలో చేరిన విషయం విధితమే. ఆ కోవలోనే పట్టణానికి చెందిన చర్మశుద్ధి మిగతా 2లో

## చల్లని బీరులో నల్లని పురుగులు..

### ప్రభుత్వ మద్యం దుకాణంలో మద్యం ప్రియులకు షాక్ -మందు పాయే.. మనీ పాయే..!

**అనకాపల్లి, మే 5, మేజర్ న్యూస్:** తాగితే మరచిపోగలము కానీ తాగనివ్వారు... పోనీ అవకాశం వచ్చి తాగుదామంటే ప్రభుత్వ మద్యం దుకాణంలోని బీర్లల్లో నల్లని పురుగులు దర్శనం ఇస్తున్నాయి. ఇది అనకాపల్లిలోని మందు బాబుల దుస్థితి. వివరాల్లోకి వెళితే.... అనకాపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గల ప్రభుత్వ మద్యం దుకాణంలో శనివారం మధ్యాహ్నం ఓ మధ్యంబాబు వేసవి తాపానికి తట్టుకోలేక చల్లని బీరు తాగుదామని కొని ఓపెన్ చేస్తే అందులో నల్లని పురుగులు దర్శనం ఇచ్చాయి. ఇదేందయ్యా అని షాపు నిర్వాహకుడిని అడిగితే మాకు సంబంధం లేదని నీకు దిక్కు ఉన్న చోట చెప్పుకో అని హేళన చేశాడు. ఇంకేముంది కొనుగోలు చేసిన మద్యం పోయి మద్యానికి ఇచ్చిన డబ్బులు పోయి మిగతా 2లో



## పోస్టల్ బ్యాలెట్లకు 7, 8 తేదీల్లో మరో అవకాశం



### ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతీ ఉద్యోగికీ పోస్టల్ బ్యాలెట్
### రూ.450 కోట్ల విలువైన నగదు, మద్యం, వస్తువుల సీజ్
### సున్నిత ప్రాంతాల్లో పటిష్ట నిఘా వ్యవస్థ
### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా

విజయనగరం బ్యూరో, మే 5, మేజర్‌న్యూస్: ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకొనేందుకు ఈ నెల 7,8 తేదీల్లో మిగతా 2లో

## అనకాపల్లి- తుని మధ్య ట్రాఫిక్ మళ్లింపు

### ప్రధానమంత్రి మోడీ బహిరంగ సభ

(సూర్య ప్రతినిధి- అనకాపల్లి)

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా అనకాపల్లి పార్లమెంటు అభ్యర్థులకు మద్దతుగా భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కసింకోట మండలం రాజుపాలెం లో జరిగే బహిరంగ సభలో సోమవారం సాయంత్రం పాల్గొంటున్న సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపడుతున్నామనిఈ సందర్భంగా అనకాపల్లి, ఎలమంచిలి మధ్య సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం 6 గంటల వరకు ట్రాఫిక్ నియంత్రణ ఉంటుందని జిల్లా ఎస్పీ మురళీకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం మధ్యాహ్నం అనకాపల్లి ఎలమంచిలి మధ్య ప్రయాణించేవారుకు ముందు జాగ్రత్తగా విషయం తెలియజేస్తున్నామని ప్రయాణికులు వాహనదారులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కోరుచున్నామని అన్నారు.

## అభివృద్ధి చూసి ఆదరించండి!

### 54వ వార్డు శ్రీ స్టార్ వాకర్స్ క్లబ్ ప్రచారంలో కేకే రాజు



2లో

## ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యత

### పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్



2లో

## సామాజిక సాధికారతే జగనన్న లక్ష్యం

### పేదవాడి పక్షాన్ని గెలిపించండి
### :వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ



2లో

## సీఎంగా జూన్ 9న చంద్రబాబు ప్రమాణస్వీకారం

### రాష్ట్రంలో 160, ఉత్తరాంధ్రలో 30కి పైగా సీట్లు
### : భీమిలి టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు జోస్యం



**విశాఖపట్నం, మే 5, మేజర్‌న్యూస్:** రాష్ట్రమంతా 160 అసెంబ్లీ స్థానాల్లో గెలిచి కూటమి చరిత్ర సృష్టించబోతోందని, జూన్ 9న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారని మాజీ మంత్రి, భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఎం.వి.పి. కాలనీలోని తన నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మిగతా 2లో

## అభివృద్ధి చూసి ఆదరించండి...

మద్రిపాలెం, మే 5, మేజర్‌న్యూస్: విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.కే రాజు ఆదివారం 54 వ వార్డు శ్రీ స్టార్ వాకర్స్ క్లబ్ లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని పరిచయం చేసుకుంటూ గత ఐదు సంవత్సరాలలో ఈ ప్రభుత్వం హయాంలో ఉత్తర నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకే ఓటు వేసి ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 54 వ వార్డ్ కార్పొరేటర్ చల్ల రజిని ఈశ్వరరావు, వార్డ్ నాయకులు చిరంజీవి, సీనియర్ నాయకులు పార్టీ శ్రేణులు మరియు వాకర్స్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమనికే ప్రాధాన్యత

**పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారిఆనంద్ కుమార్...**

మద్రిపాలెం, మే 5, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనందకుమార్ చెప్పారు. ఆదివారం గోపాలపట్నం కుమారి కళ్యాణ మండపంలో జరిగిన కాపు, తెలగ, బలిజ కులాల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కులాలకు సమాన ప్రాతిపదికన సంక్షేమ పథకాలు అందిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంచి పరిపాలన అందించారని అన్నారు. ప్రజా సంక్షేమానికి సంబంధించిన మేనిఫెస్టో అంశాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, వీటిని ఓటర్లకు వివరిస్తూ ఓటును అభ్యర్థించాలని సూచించారు. వైసీపీ విజయానికి కృషిచేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని హామీ ఇచ్చారు. పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, విశాఖ ఎంపీ అభ్యర్థిగా ఝాన్సీకి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నియోజవర్గం లో ఉన్న కాపు తెలగ, బలిజ కులస్తుల సమస్యల పరిష్కారానికి ఎప్పుడు ముందుంటానని, పిలిస్తే పలుకుతానని హామీ ఇచ్చారు. నియోజవర్గం ఇప్పటికే 255 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు గుర్తు చేశారు. అలాగే బడుగు బలహీన వర్గాల వారికి అనేక సంక్షేమ పథకాలు అందించినట్లు వివరించారు. సొంత నిధులతో పెన్షన్లు విద్య, వైద్యానికి సంబంధించిన ఆర్థిక సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు. మంచికి చెడుకు జరుగుతున్న ఈ ఎన్నికల్లో వైసీపీ విజయానికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎన్నికల సహా పరిశీలకులు పేడాడ రమణకుమారి, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రాలుగా గుర్తించి, ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉండేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. అన్నిచోట్ల వెబ్ కాస్టింగ్ , సూక్ష్మ పరిశీలకులు, వీడియోగ్రాఫర్లను ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. వేసవి దృష్ట్యా ప్రతి కేంద్రం వద్ద షామియానా, కుర్చీలు, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్ , దివ్యాంగుల కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ప్రతి ఓటరు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు సిబ్బంది పూర్తిస్థాయిలో సహకరించేలా ఆదేశాలు జారీచేశామన్నారు. కావున జిల్లాలోని ప్రతి ఓటరు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జేసీ కె. మయూర్ అశోక్,జీవిఎంసి ఏడీసి కె.ఎస్.విశ్వనాథన్, ఇతర పోలింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాన ఉదయించే..రా'రాజు'..!

(మొదటి పేజీ తరువాయి)

ఓట్ల తేడాతో గెలిచినా నియోజక వర్గాన్ని గత అయిదేళ్లుగా ఏ మాత్రం పట్టించుకోలేదని అంటున్నారు. గత రెండు ఎన్నికల్లోనూ వైసీపీ అభ్యర్థులను దూరం పెట్టిన నియోజక వర్గ ప్రజలు ఈ సారి మాత్రం మరో నిర్ణయం లేకుండా అధికార పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు.

పోటీలో ఆ నలుగురు...!

ఉత్తరం నియోజక వర్గంలో ఈ సారి పోటీ నువ్వా నేనా అన్నట్టుగా సాగడం లేదు. వార్ వన్ సైడేనని తేలిపోనుంది. అయితే పోలింగ్ పూర్తయ్యే వరకూ సర్వశక్తులూ పెట్టే వారే అంతిమ విజయం సాధించనున్నారు. ఈ నియోజక వర్గంలో ప్రస్తుతం నలుగురు పోటీలో ఉన్నారు. వైఎస్ఆర్‌సీపీ నుంచి కేకే రాజు, కూటమి అభ్యర్థిగా బీజేపీ నుంచి విష్ణుకుమార్ రాజు, కాంగ్రెస్ అభ్యర్థిగా లక్కరాజు రామారావు, జైభారత్ నేషనల్ పార్టీ నుంచి సీబీఐ మాజీ జేడీ వివి లక్ష్మీనారాయణ పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నియోజక ప్రజలకు పెద్దగా పరిచయం లేని వ్యక్తి. ఇక జేడీ లక్ష్మీనారాయణ, విష్ణుకుమార్ రాజు ల మధ్య పోటీ నెలకొంది.

## చల్లని బీరులో నల్లని పురుగులు..

(మొదటి పేజీ తరువాయి)

ఎండ వేడిమి చల్లారక ప్రభుత్వ మద్యం దుకాణంలో మోసపోయానని, నష్టపోయానని మధ్యంబాబు వెనుదిరిగాడు. ప్రభుత్వ దుకాణంలో కొనుగోలు చేసిన వాళ్ళకే ఇంతలా మోసం జరిగితే ఎలా అని పలువురు ప్రశ్నిస్తున్నారు

## గవర' అంటే 'సుందరపు'నకు మంటే...!

(మొదటి పేజీ తరువాయి)

కన్నబాబు సామాజిక వర్గీయులు నియోజకవర్గంలో ఎంతమంది ఉన్నారు. నియోజకవర్గంలో 70 వేలమంది కాపులు ఉండగా, కన్నబాబు వర్గీయులు 600 మంది మాత్రమే ఉన్నారు. మరి సుందరపు ఎందుకు ఓడిపోతున్నారు ? కన్నబాబు ఎలా గెలుపొందుతున్నారు ? తన సామాజిక వర్గం ఎక్కువగా ఉన్న గ్రామాలలోనే ఎక్కువగా ప్రచారాలు చేయడం, అక్కడే ఎక్కువగా డబ్బు ఖర్చు చేయడాన్ని మిగిలిన సామాజిక వర్గాలు గమనిస్తున్నాయి. సుందరపుకు ఉన్న కుల పిచ్చికి ఒక ఉదాహరణ పరిశీలిద్దాం. జనసేన మునగపాక మండల కమిటీ వేసారు. ఈ మండలంలో అధిక సంఖ్యలో గవర సామాజిక వర్గీయులు ఉన్నారు. కనుక అధ్యక్ష, కార్యదర్శి పదవులు గవర కులస్తులకే కేటాయించారు. అంతవరకూ బాగానే ఉంది. కానీ ఈ కమిటీపై పెత్తనం పక్క మండలంలోని ఒక నాయకుని చేతిలో పెట్టారు. నియోజకవర్గం కన్వీనర్ అని కొత్త పోస్ట్ తన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కి కట్టబెట్టి మండలంపై పెత్తనం ఇచ్చారు. మరి నియోజకవర్గంలోని మూడు మండలాలలో ఈ విధంగా ఎందుకు చేయలేదు? ఎందుకంటే గవర సామాజిక వర్గం మీద ఆయనకు నమ్మకం లేకనా? లేక అందరూ చెబుతున్నట్లుగా ఆ సామాజిక వర్గం అంటే అసహ్యమా ? అన్ని సామాజిక వర్గాలను సమానంగా చూసినపుడే నాయకునిగా గుర్తింపు ఉంటుంది. ప్రజా ప్రతినిధిగా గెలిచే అవకాశాలు ఉంటాయి. జనసేన అధినేత కు లేని కులపిచ్చి ఈ సుందరపుకు ఎందుకు ? కులం కార్డు తో గెలుపు సాధించాలేమన్న జీవిత సత్యం సుందరపు ఎపుడు గ్రహిస్తాడో మరి.

## కురుపాం లో ప్రచారం



అరకు మే 05, మేజర్ న్యూస్ : ఎన్డీఏ పార్టీ బలపరిచిన అరకు పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థిని కొత్తపల్లి గీత కురుపాం నియోజకవర్గం గుమ్మలక్షిపురం మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మారుమూల గ్రామాలైన కొత్తవలస, చింతలపాడు గ్రామాలలో పర్యటించిన కొత్తపల్లి గీత కు స్థానిక ప్రజలు సంప్రదాయ గిరిజన వాయిద్యాలతో,థింసా నృత్యాలతో మహిళలు హారతులతో స్వాగతం పలుకగా గిరిజనులతో కలసి థింసా నృత్యంలో అడుగులు కలిపారు. గ్రామాల్లో యున్న పలువురు ఓటర్లను కలసి కమలం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పార్టీల నేతలు, కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని చేసిన నినాదాలతో హోరెత్తించారు.

## కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, మే 5: భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు సమక్షంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. ఎం.వి.పి.కాలనీలోని ఆయన నివాసంలో వీరందరికీ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించబోతోందని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారని తెలిపారు. పార్టీ విజయానికి కష్టపడిన ప్రతి కార్యకర్తకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. పొట్నూరు గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ రఘుమజ్జి వెంకట్రావు, డ్వాక్రా లీడర్ కొవ్వాడ భారతి, సర్పంచ్ గా పోటీ చేసిన రఘుమజ్జి అప్పలరాజు, రఘుమజ్జి బంగారు నాయుడు, అయినాడకు చెందినపూసర్ల సూర్యనారాయణ, దువ్వు శంకర్, పిన్నింటి రాజబాబు, నీలాపు రమణ, దువ్వు శివ, పూసర్ల ఆదిబాబు, దువ్వు శ్రీను, నవీన్, పిన్నింటి జగదీష్, దువ్వు రాజు, అప్పలనాయుడు, అప్పలరాజు, పిన్నింటి భాను, ఈగల వాసు, దువ్వు మణికంఠ, ఎన్. ప్రకాష్, మధురవాడ ధర్మపురి కాలనీకి అధ్యక్షులు, జిల్లా వెలమ సంఘం నాయకులు అమ్మాజీ, మాజీ ఎంపీపీ గోపీరాజు ఆధ్వర్యంలో పద్మనాభం విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు వేము అప్పలాచారి, ఉపాధ్యక్షుడు వేము ఈశ్వరరావు సహా 200 మంది సభ్యులు పార్టీలో చేరారు.

98 వార్డు నుంచి

98 వార్డు కార్పొరేటర్ పిసిని వరహా నరసింహం ఆధ్వర్యంలో ఆదివారం పలువురు యువకులు టీడీపీలో చేరారు. వారికి పసుపు కండువాలు వేసి భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారిలో బంతి ఈశ్వర్రెడ్డి, గనిరెడ్డి జ్ఞానేశ్వరరావు, నేమాలి లోకేష్, కాండ్రేగుల ఉమా మహేష్, దమ్ము అప్పలరాజు, చైతన్య రెడ్డి, గౌరి శంకర్, సుమంత్, సాయి కుమార్, గణేష్, సూరిబాబు, త్రినాథ్, బంతి చైతన్య, ఆర్.కుమార్, సీహెచ్.రాజు తదితరులు ఉన్నారు. భీమిలి టిడిపి ఇంచార్జ్ కోరాడ రాజబాబు కూడా పాల్గొన్నారు.

## సామాజిక సాధికారతే జగనన్న లక్ష్యం



**పేదవాడి పక్షాన్ని గెలిపించండి**

**వైఎస్ఆర్సిపి అభ్యర్థి బొత్స ఝాన్సీ**

భీమిలి, మే 5.రాష్ట్రంలోని ప్రతి ప్రతి కుటుంబానికి విద్యా, వైద్యం మౌలిక సదుపాయాలు అందించి ఆర్థికంగా నిలదొక్కుకునేలా పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిని మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని శ్రీమతి బొత్స ఝాన్సీ అన్నారు. భీమిలి నియోజకవర్గం మారికవలస జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం, రాజీవ్ గృహకల్ప కాలనీలో ఆదివారం నాడు ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీ అభ్యర్థి ముత్తం శెట్టి శ్రీనివాసరావు తో కలిసి నిర్వహించిన ఈ ప్రచారంలో ఆమె మాట్లాడుతూ "పేద పిల్లలు ఎంతవరకు చదువుకుంటే అంతవరకు చదువుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తూ, పేదవాడి పక్షం వైపు నుంచే ఆలోచించి నిర్ణయం తీసుకుంటున్న తీసుకుంటున్న ముఖ్యమంత్రి దేశంలో జగనన్న తప్ప వేరొకరు లేరని అన్నారు. ఎన్నికలు పూర్తి కాకమునుపే వాలంటీర్ల వ్యవస్థ పై కక్ష కట్టిన ప్రజా సంక్షేమానికి అడ్డుపడిన తెలుగుదేశం పార్టీ కూటమికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మన రాష్ట్ర ప్రయోజనాలు సాధించేందుకు, ముఖ్యంగా విశాఖ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు సంబంధించిన అంశాలపై పార్లమెంట్లో గట్టిగా మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంత సమస్యలు, అవసరాలపై సమగ్రమైన అవగాహన ఉన్న, ఇక్కడి ఆడపడుచు గా పార్లమెంట్ కు పంపించాలని ఆమె అభ్యర్థించారు. ఈ ప్రాంత మహిళలు హారతి ఇచ్చి, గుమ్మడి కాయల దిష్టి తీసి, పార పోసి స్వాగతం పలికారు

## అనకాపల్లిలో కడప రౌడీయిజం?

(మొదటి పేజీ తరువాయి)

బూడి ముత్యాలనాయుడు స్వగ్రామమైన మాడుగుల నియోజకవర్గం తారువ గ్రామంలో శనివారం అంతకు మించి కడప, రాయలసీమ సంస్కృతియైన ప్రత్యర్థులను, విరోధులని, శత్రువులని మట్టు బెట్టే టెక్నిక్ ను ప్రదర్శించారు. ముందుగా తరువా గ్రామంలో తన అనుచరులు ఫ్లై కెమెరాలతో బూడి ముత్యాల నాయుడు ఇంటి చుట్టూ పహారా నిర్వహించడంతో హత్యాయత్నంగా భావించి పసిగట్టిన బూడి అనుచరులు దాడి చేసి పోలీసులకు అప్పగించడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. విషయం వైసిపి మీడియా మాధ్యమాల ద్వారా బయటకి పొక్కడంతో సదరు విషయం తెలుసుకున్న సీఎం రమేష్ అనకాపల్లి నుంచి తన అనుచరులను వెనుకేసుకొని తారవ గ్రామానికి చేరుకుని బుడి కుమారుడు రవి కుమార్ కు న్యాయం చేయాలంటూ కూటమి తరఫున డిమాండ్ చేస్తూ కథను యూ టర్న్ చేసారు. ఇంకేముంది ఉదయం జరిగిన గొడవ మరుగున పడి సాయంత్రం జరిగిన గొడవనే జాతీయ మీడియా సైతం కవరేజీ ఇచ్చి ఫైనల్ టచ్ గా సీఎం రమేష్ అరెస్ట్ అనే ట్విస్ట్ ఇచ్చారు. అంతే కథ కంచికి అందరూ ఇంటికి. వాస్తవంగా ఇదే సంస్కృతిని 2014 వ సంవత్సరంలో విశాఖపట్నం ఎంపి అభ్యర్థిగా పోటీచేసిన వైఎస్ విజయమ్మ కూడా ప్రదర్శించింది. విషయం గమనించిన ఓటర్లు ఆమెను ఎన్నికల్లో ఓడించి తిరిగి ఇంటికి వెళ్లగొట్టారు. అనకాపల్లిలో ఇదే సంస్కృతిని అమలుచేస్తున్న సీఎం రమేష్ పరిస్థితి ఎంటో ఎన్నికలు ముగిసేవరకు వేచి చూడాలి మరి! ప్రత్యర్థులను ఓపికతో ఎదుర్కోవాలి గాని ఈ సంస్కృతి మంచిది కాదని అనకాపల్లి జిల్లా వాసులు హెచ్చరిస్తున్నారు?

## వైసీపీ ద్వితీయ శ్రేణి నేతలపై టీడీపీ గాలం

(మొదటి పేజీ తరువాయి)

కారుల బోర్డు మెంబర్ జొన్నాడ శ్రీదేవి తో పాటు వైసీపీ టికెట్ ఆశించి భంగపడ్డ వి ఆర్ ఎస్ తీసుకున్న ఉపాధ్యాయిని ఎందవ నిర్మల కుమారి పార్టీకి దూరం కావడం గమనార్హం. అలాగే పట్టణానికి చెందిన మరో బీసీ సామాజిక వర్గ బోర్డ్ నెంబర్ కు టిడిపి నుండి ఆహ్వానం వచ్చినట్లు ఆయన కూడా నేడో రేపు పార్టీ మారేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తుంది. అధికార పార్టీకి చెందిన నేతలు ఆయనతో సంప్రదింపులు జరుపుతూ వివరణ అడిగినట్లు అయితే తాను ససేమిరా అన్నట్లు బోగట్టా. బెలగాం ప్రాంతానికి చెందిన ఓ మాజీ కౌన్సిలర్ ప్రస్తుతం పార్టీలో మరో పదవిలో ఉన్న వ్యక్తి కూడా సముచిత గౌరవం దక్కడం లేదన్న అసంతృప్తి తో ఉన్న విషయాన్ని గమనించి తెదేపా వర్గీయులు అతన్ని పార్టీలోకి ఆహ్వానించడంతోపాటు బంపర్ ఆఫర్ ప్రకటిస్తున్నట్లు తెలుస్తుంది ఇలా నియోజకవర్గ నలుమూలల వైసిపి ద్వితీయ శ్రేణి నాయకులపై కన్నేసి గాలం వేస్తుండడంతో ఆ పార్టీలో కలవరం మొదలైంది. ఇదిలా ఉండగా దెబ్బకు దెబ్బ అన్న మాదిరి టిడిపిలో ఉన్న ప్రజాధరణ, సామాజిక వర్గంలో ఒకింత గుర్తింపు ఉన్న నేతలపై అధికార పార్టీ పెద్దలు కన్ను పడినట్లు సమాచారం. సామబేధ దాన దండోపాయాలతో మూ కుమ్మడి గా కొంతమందిని ఒకేసారి తమ పార్టీలోకి తీసుకునేందుకు అధినేత తన వంతు ప్రయత్నాలను అనుయాయుల ద్వారా చేస్తున్నట్లు తెలుస్తుంది. మరో వారం రోజుల్లో ఎన్నికలు జరగనున్నందున చివరి రోజులు ఎవరికి కలిసి వచ్చి ముందుకు నడిపిస్తాయో వేచి చూడాల్సిందే.

## పోస్టల్ బ్యాలెట్లకు 7,8 తేదీల్లో మరో అవకాశం

(మొదటి పేజీ తరువాయి)

మరో అవకాశాన్ని ఇస్తున్నట్లు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా ప్రకటించారు. ఆయన ఆదివారం జిల్లాలో పర్యటించారు. జిల్లా కేంద్రంలోని జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను సందర్శించారు. ఓటింగ్‌కు చేసిన ఏర్పాట్లు, ఓటింగ్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్‌లు, క్యూలెన్లు, పోలింగ్ బూత్‌లను సందర్శించారు. ఓటర్లతో మాట్లాడి వారి సమస్యలను, ఏర్పాట్లపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఏర్పాట్లపట్ల ఉద్యోగులు సిఇఓ వద్ద సంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లాలో పోస్టల్ ఓటింగ్ కోసం చేసిన ఏర్పాట్లను, ఎన్నికలు, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి వివరించారు. ఈ సందర్భంగా సిఇఓ మీనా మీడియాతో మాట్లాడారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతీ ఉద్యోగికీ పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. పోస్టల్ ఓటర్ల జాబితాలో పేర్లు లేనివారు, ఓటు కోసం ధరఖాస్తు చేసుకోని వారు సైతం తమ ఎన్నికల డ్యూటీ ఆర్డర్, గుర్తింపు కార్డును సంబంధిత ఫెసిలిటేషన్ సెంటర్‌కు తీసుకువెళ్లి, ఓటు పొందవచ్చునని సూచించారు. ఇలాంటి వారి కోసం ఈ నెల 7,8 తేదీల్లో ఓటు వేయడానికి అవకాశం ఇస్తామని తెలిపారు. అన్నిఫెసిలిటేషన్ సెంటర్లలో కనీస మౌలిక సదుపాయాలను, హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర వ్యాప్తంగా పక్కా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సిబ్బందికి ఇప్పటికే రెండు విడతల శిక్షణ పూర్తయ్యిందన్నారు. వివిధ విభాగాలనుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్నామని, సి-విజిల్ ద్వారా ఎక్కువ ఫిర్యాదుల అందుతున్నాయని అన్నారు. ఇప్పటివరకు సుమారు 16000 ఫిర్యాదులు వచ్చాయని, వీటిలో 99 శాతం ఫిర్యాదులపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. స్వయంగా తమ కార్యాలయానికే 500 ఫిర్యాదులు అందాయని, వీటిలో 450 ఫిర్యాదులపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ఫిర్యాదు వస్తే వెంటనే చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముందుగా సంబంధిత పోస్టులను ఆ సోషల్ మీడియా వేదికల నుంచి తొలగిస్తున్నామని, సంబంధిత పార్టీ లేదా అభ్యర్థిపై కేసులు నమోదు చేస్తున్నామని వివరించారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు, ప్రలోభాలను అరికట్టేందుకు పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.450కోట్లు విలువైన నగదు, మద్యం, విలువైన పరికరాలు, వస్తువులను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని, ప్రతీ మండలంలో మండల అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. అక్రమ మద్యం రాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టామన్నారు. మద్యం ఉత్పత్తి కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లవద్ద సిసి కెమేరాలను ఏర్పాటు చేశామని, వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేసి, మద్యాన్ని ఎక్కడికి రవాణా చేస్తున్నదీ నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఇతర రాష్ట్రాలనుంచి మన రాష్ట్రంలోకి అక్రమ మద్యం రాకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. రాష్ట్రంలో సుమారు 12,400 సున్నిత, అతి సున్నిత పోలింగ్ కేంద్రాలను గుర్తించి, ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. సున్నిత, అతి సున్నిత ప్రాంతాల్లో వెబ్ కాస్టింగ్, కేంద్ర బలగాలను వినియోగించడం, మైక్రో అబ్జర్వర్ల నియామకం, వీడియో గ్రఫీ తదితర చర్యలను చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇవే కాకుండా రాజకీయంగా సున్నితంగా ఉన్న 14 నియోజకవర్గాల్లో ఎన్నికల పరిశీలకులు సూచనల మేరకు, అదనపు భద్రతా చర్యలు చేపట్టామని, వెబ్ కాస్టింగ్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని ఓటింగ్ రోజు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఎండ తగలకుండా క్యూలైన్ల వద్ద నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేస్తున్నామని, మహిళలు, వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. త్రాగునీరు, వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఓటర్లు కూడా ఎండ నుంచి రక్షణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సిఇఓ మీనా సూచించారు. సిఇఓ ముఖేష్‌కుమార్ మీనా పర్యటనలో జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్ఓ ఎస్డి అనిత, పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్ కె.సందీప్‌కుమార్, డిఆర్‌డిఏ పిడి ఏ.కళ్యాణచక్రవర్తి, ఎస్‌సి కార్పొరేషన్ ఈడి సుధారాణి, జెడ్‌పి డిప్యూటీ సిఇఓ కె.రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంగా జూన్ 9నచంద్రబాబు ప్రమాణస్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ కూటమికి రోజురోజుకు జనం మద్దతు అనూహ్యంగా పెరుగుతోందని, రాయలసీమలోని వైసీపీ కంచుకోటలు సైతం బద్దలు కానున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్రలోని 34 స్థానాల్లో కూటమి 30కి పైగా స్థానాలు గెలవబోతోందని పేర్కొన్నారు. కూటమి ప్రజాగళం మేనిఫెస్టోకు అన్ని వర్గాల నుంచి విశేషమైన స్పందన కనిపిస్తోందని తెలిపారు. సంక్షేమమే ఊపిరని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి వైసీపీ మేనిఫెస్టోను పాత పథకాలకే పరిమితం చేశారని, 3 వేల పెన్షన్ ను 2029 ఎన్నికల సమయానికి 3,500 చేస్తాననడం పేద ప్రజలను మభ్య పెట్టడమేనని చెప్పారు. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఇస్తున్న రూ.200 పెన్షన్ ను 10 రెట్లకు రూ.2000కు పెంచిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ఆ రూ. 2000 పెన్షన్ ను రూ.3000 కు చేయడానికి వైసీపీకి అయిదేళ్లు పట్టడం హాస్యాస్పదమని అన్నారు. కూటమి మేనిఫెస్టో హామీలను అమలుకు ఇప్పుడు తమ ప్రభుత్వం ఖర్చు చేస్తున్న 70 వేల కోట్లకు మించిన నిధులు ఎలా తెస్తారని వైసీపీ నేతలు ప్రశ్నించడాన్ని తప్పుబట్టారు. జగన్మోహన్ రెడ్డిలా అప్పులు చేసి బటన్ నొక్కడం కాకుండా సంపద సృష్టించి సంక్షేమాన్ని అందించడం చంద్రబాబుకు తెలుసునన్నారు. జగన్మోహన్ రెడ్డి నిక్కర్లు వేసుకున్నప్పుడే అన్న ఎన్టీఆర్ 2 రూపాయలకు కిలో బియ్యం, హౌసింగ్, పెన్షన్ వంటి పథకాలతో ఆంధ్ర రాష్ట్రానికి సంక్షేమాన్ని పరిచయం చేశారని గంటా చెప్పారు. లులు మాల్, అమరరాజా వంటి ఉపాధి అవకాశిలిచ్చే పరిశ్రమలను పక్క రాష్ట్రాలకి తరలిపోవడం వల్ల యువతకు ఉద్యోగావకాశాలు సహా రాష్ట్ర ఆదాయం కూడా తరలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

నిరాశ, నిస్పృహల్లో జగన్

ఈ ఎన్నికల్లో ఘోరమైన పరాభవం ఖాయమనే నిస్పృహతో జగన్మోహన్ రెడ్డి గులకరాయి సంఘటనలా తనపై తాను దాడి చేయించుకోవడం లేదా ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులపై దాడులు చేయిస్తున్నారని జగన్ పై ధ్వజమెత్తారు. దాడికి గురైన బీజేపీ కార్యకర్త ను పరామర్శించడానికి వెళ్లిన అనకాపల్లి కూటమి అభ్యర్థి సీఎం రమేష్ పై బాధ్యతాయుతమైన డిప్యూటి సిఎం పదవిలో ఉన్న బూడి ముత్యాలనాయుడు దాడిని తీవ్రంగా ఖండించారు. పాతికేళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి సంస్కృతి ఎప్పుడూ చూడలేదన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

ల్యాండ్ టైటిలింగ్ చట్టం సామాన్యుల హక్కులను హరించడమే

జగన్మోహన్ రెడ్డి తీసుకువస్తున్న ల్యాండ్ టైటిలింగ్ చట్టం సామాన్య ప్రజానీకం హక్కులను హరించడమేనని గంటా శ్రీనివాసరావు విమర్శించారు. ఈ చట్టంతో స్థిరాస్తి పత్రాలు జగన్ తీసేసుకుంటారని వృద్ధులు, రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చాక తలా తోక లేని ఈ చట్టాన్ని రద్దు చేస్తామన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్మోహన్ రెడ్డి ఫోటో వేయడంపై కూడా ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఉందని చెప్పారు. బీజేపీ భీమిలి ఇంచార్జ్ రామునాయుడు మాట్లాడుతూ భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావుకు రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ రాబోతోందని చెప్పారు. జనసేన నాయకుడు ఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి హయాంలో రాష్ట్ర అభివృద్ధి పథంలోకి దూసుకుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. టిడిపి భీమిలి ఇంచార్జ్ కోరాడ రాజబాబు పాల్గొన్నారు.

## వెలమల మద్దతు వైసీపీ కే....

**ముఖ్య అతిథిగా పాల్గొన్న బొత్స ఝాన్సీ లక్ష్మి, కే.కే రాజు**



మద్రిపాలెం, మేజర్ న్యూస్: వచ్చే ఎన్నికల్లో వైసీపీకి మద్దతు తెలియజేస్తూ విశాఖ ఉత్తరం నియోజకవర్గ పరిధి బిర్లా జంక్షన్ లో గల బొత్స కన్వెన్షన్ హాల్లో ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు ఆధ్వర్యంలో వెలమల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ పార్లమెంటు అభ్యర్థిని బొత్స ఝాన్సీ లక్ష్మి మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కే.కే రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆంధ్ర రాష్ట్ర ప్రజల గుండెల్లో జరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. కావున ప్రతి ఒక్కరు ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి మన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలనే కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర రావు,సీనియర్ నాయకులు జి.వి.రవిరాజు, వి.కేపి.సిపి.ఐఆర్ మాజీ చైర్మెన్ చొక్కాకుల లక్ష్మి, యర్రా సన్యాసి నాయుడు, పాసిల సూర్య నారాయణ, వెన్నెల సూర్య నారాయణ, పరదేశి నాయుడు, బాపు నాయుడు మరియు వెలమ సామాజిక వర్గ నాయకులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## అవంతి గెలుపు భీమిలి అభివృద్ధి కి మలుపు



భీమునిపట్నం, మే 05, మేజర్ న్యూస్ :భీమిలి నియోజకవర్గం - భీమిలి మండలం, చిప్పాడ, కృష్ణంరాజు పేట, మద్దిల పేట నారాయణ రాజు పేటలో ఆదివారం భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ అభ్యర్థి అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 42వ రోజు ఎన్నికల ప్రచారం భీమిలి మండలం లో పలు పంచాయతీ లలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ప్రచారం లో దారిపోడుగునా ఓటర్లు ఒకటే నినాదం నిరంతరం మా మద్యే ఉండే అవంతి అయితేనే మాకు మేలు చేస్తాడు ఆయన పై ఎవ్వరు పోటీకి దిగినా మేమంతా ఫ్యాన్ గుర్తు పై ఓటేసి అవంతి నే గెలిపించుకుంటాం అంటున్న ప్రజలు.42వ రోజు పర్యటన కు విచ్చేసిన అవంతి గారికి డీజే మోతలతో - సాంప్రదాయ సాంస్కృతిక నృత్యాలు తో - కోలాటం అట పాటలతో - బారీ అశేష జన ర్యాలీ తో జై జగన్ జై అవంతి నినాదాలు తో అడుగడుగునా ప్రజలు నాయకులు అభిమానులు సాదర స్వాగతం పలకడం జరిగిందిఅవంతి 42వ రోజు కూడా ఎన్నికల ప్రచారం లో గడప గడపను తట్టి ఫ్యాన్ గుర్తు పై ఓటేసి యంయల్ఏ గా నన్ను - యంపి గా బొత్సా ఝాన్సీ గారి ని అఖండ మెజారిటీతో ముచ్చటగా మూడోసారి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.అనంతరం అవంతి మహిళలతో మాట్లాడుతూ గత ప్రభుత్వాలు లో మహిళలకు హామీలు ఇవ్వడం తప్పా చేసొంది ఏమీ లేదు వైసిపి ప్రభుత్వం జగనన్న పాలనలో మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తూ మహిళలకు పదవుల్లో రాజ్యాంగ హక్కులు ను పొందుపరుస్తూ వారికి పదవుల్లో సైతం 60 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వారిని ఉన్నత పదవుల్లో కూర్చోబెట్టిన ఘనత జగనన్న కే దక్కిందని, పదవుల్లోనే కాకుండా వారు సమాజంలో ఆర్థికంగా నిలదొక్కుకోవాలని వైయస్సార్ చేయూత,డ్వాక్రా రుణ మాఫీ,ఆసరా ఇలా ఎన్నో నూతన పథకాలు తో నూతన సంస్కరణలు మహిళలను మహారాజులు గా చేసి మహిళలకు నిలిచారని,గత ప్రభుత్వాలు అధికారం కోసం పాటు పడితే వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం ప్రజలు సంక్షేమ అభివృద్ధి కోసం పాటు పడుతున్నారని,ఇచ్చిన మాటకు కట్టుబడి మీ మహిళలకే మేలు చేసే సంక్షేమ పథకాలు ఎన్నో ప్రవేశ పెట్టిన నేరుగా మీ ఖాతా లోకే జమ చేయడం జరిగింది అని,మహిళలు అంతా జగనన్న వెంటే ఉన్నారని,గత ప్రభుత్వం లో పెదోడు ఏడిస్తే జగనన్న ప్రభుత్వం లో ఉన్నోడు ఏడుస్తున్నాడని కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా ప్రజలు పార్టీ కార్యాలయాలు ప్రభుత్వ కార్యాలయాలు అదికారులు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగకుండా వాలంటీర్లు ద్వారా నేరుగా ప్రజలకే సేవలు అందించడం జరుగుతుంది అని సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు గా చూసి అన్ని వర్గాల కు పెద్దపీట వేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారే అని అలాంటి నాయకుడే మరల ముఖ్యమంత్రి అయితే మరింత పాలన అందిస్తారని మీరంతా ఆయనకు మద్దతు గా నిలిచి రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం గెలుపుకు తోడ్పాడాలని పిలుపునిస్తూ మాట్లాడారు.అనంతరం రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి రాష్ట్రంలో జగనన్న ను - భీమిలి లో నన్ను యంయల్ఏ గా - విశాఖ జిల్లా యంపి గా బొత్సా ఝాన్సీ గారి ని గెలిపించడానికి మహిళా అక్కాచెల్లెళ్ళు - సోదరులైన మీరంతా సిద్దమా అంటే సిద్దం అంటూ మహిళలు జగన్ రావాలి - కావాలి అవంతి అంటూ సంతోషం తో నినాదాలతో హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో - భీమిలి మండలం వైసిపి శ్రేణులు, ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు, సచివాలయం కన్వినర్ లు,గృహ సారథులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కే.కే రాజు కు మద్దతు తెలియజేస్తూ
# కాంట్రాక్టర్లు బిల్డర్లు ఆత్మీయ సమావేశం

ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ...



**మద్రిపాలెం, మే 5, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.కే రాజు కు మద్దతు తెలియజేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి వి రవి రాజు ఆధ్వర్యంలో బిల్డర్స్ మరియు కాంట్రాక్ట్స్ తో బిర్లా జంక్షన్ లో గల బొత్స స్క్వేర్ లో ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కే.కే రాజు గారు పాల్గొనీ అనంతరం వారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, అలాగే సచివాలయ మరియు వార్డు వాలంటరీ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులు ఇళ్ళకే సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని ఇలాంటి సంక్షేమ సారధిని మరొకసారి ముఖ్యమంత్రి కావాలంటే ఈ ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, 53 వ వార్డు కార్పొరేటర్ భర్కత్ ఆలీ, నాయకులు కె.వి బాబా, ఐ ఎన్ టి యు సి లీడర్ మంత్రి రాజశేఖర్, గుజ్జు వెంకటరెడ్డి, లంక భాస్కర్, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి ఆత్మీయ సమావేశంలో కె కె రాజు



**అక్కయ్యపాలెం, మే 5, మేజర్‌న్యూస్:** విశాఖ శంకర్ మఠం రోడ్ లో గల పద్మశాలి భవన్ లో పద్మశాలి కన్వీనర్ గుద్దే వేణు బ్రదర్స్ మరియు శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గం పద్మశాలిల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి ద్వారానే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని ఇప్పటికే ప్రతి ఒక్కరి సంక్షేమానికి ముఖ్యమంత్రి అనేక లబ్ది చేకూర్చాలని కావున ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మన జగన్మోహన్ రెడ్డి గారిని మరోసారి ముఖ్యమంత్రి చేయాలని అలాగే నన్ను ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈకార్యక్రమం లో స%శీ%పగి శ్రీను, టీ.వెంకటేశ్వరరావు కే సన్యాసిరావు చిక్క సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణీ కార్యక్రమం



**ఆనందపురం, మే 5 మేజర్ న్యూస్:** శ్రీ లక్ష్మీ పైడితల్లమ్మ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో అనందపురం జంక్షన్ వేములవలస పంచాయతీ పరిధిలో శ్రీలక్ష్మి ఆటో స్టాండ్ లో మజ్జిగ చలివేంద్రం ఆదివారం ఏర్పాటు చేశారు. సుమారు 3000 మందికి పైగా పంపిణీ చేశారు. ఈ మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ప్రయాణికులకు కొంతమేర తమ వంతుగా సాయం అందిస్తున్నామని ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పతివాడ నర్సింగరావు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి పైడితల్లమ్మ ఆటో స్టాండ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రచార వాహనాలను
# అడ్డగించిన కూటమి శ్రేణులు
- చౌడువాడలో ఉద్రిక్తత



**దేవరాపల్లి / కె.కోటపాడు మే 5 మేజర్‌న్యూస్:** తమ గ్రామంలో వైకాపాకు చెందిన ఎటువంటి ప్రచార వాహనాలు తిరగడానికి వీలులేదని చౌడువాడ గ్రామస్తులు ఊరి పొలిమేరలోనే ఆ వాహనాలను నిలిపివేశారు. ఆదివారం మండలంలోని అతి పెద్దదైన చౌడువాడలో వైయస్సార్సీపి ఎన్నికల ప్రచార ర్యాలీకి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం తెల్లవారుజామునే నాలుగు ప్రచార వాహనాలు గ్రామంలోకి వస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. చౌడువాడ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త కుమార అప్పారావును ముందు రోజు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు తన సొంత గ్రామం తారువాలో వైకాపా కార్యకర్తలు కొట్టారు. తారువా గ్రామంలో డ్రోన్ కు జండా కట్టి ప్రచారం చేస్తుండగా తమ గ్రామంలో బీజేపీ ప్రచారం చేయటానికి వీలులేదని పార్లమెంటు అభ్యర్థి ఉపముఖ్యమంత్రి అయిన బూడి ముత్యాల నాయుడు ఆ డ్రోన్ ను పగలగొట్టి బిజెపి కార్యకర్తపై చేయి చేసుకున్నారు. ఈ విషయం తెలిసిన అనకాపల్లి పార్లమెంటు బిజెపి అభ్యర్థి సీఎం రమేష్ తమ అనుచరులతో తారువా గ్రామానికి చేరుకున్నారు. సీఎం రమేష్ పై కూడా గ్రామస్తులు దాడి చేసి పలు వాహనాలను ధ్వంసం చేశారు. ఈ క్రమంలో చౌడువాడ సర్పంచ్ దాడి ఎరుకు నాయుడు కారు అద్దాలు కూడా ధ్వంసం అయ్యాయి. ఈ సంఘటనలు దృష్టిలో ఉంచుకుని ఆదివారం చౌడువాడలో వైసీపీ చేపట్టిన ర్యాలీని ఆ గ్రామస్తులు భగ్నం చేశారు. వైసిపి ప్రచార వాహనాలను అడ్డుకున్న క్రమంలో పెద్ద ఎత్తున సిఆర్పిఎఫ్ దళాలు గ్రామానికి చేరుకున్నాయి. అనకాపల్లి డి.ఎస్.పి అప్పలరాజు చోడవరం, కే కోటపాడు సిఐలు శ్రీనివాసరావు, స్వామి నాయుడు గ్రామస్తులను ఎంత బ్రతిమలాడిన గ్రామంలోకి వాహనాలు రావడానికి వీలులేదని భీష్మించుకు కూర్చున్నారు. ఒక దశలో గ్రామస్తులపై లాఠీచార్జి చేసినా బెదరలేదు. చేసేది లేక పోలీసులు వైసీపీ వాహనాలను వెనక్కి పంపించివేశారు. గ్రామానికి చెందిన వైసిపి నాయకులు దాట్ల శివాజీ రాజు , రాజేష్ , రొంగలి సూర్య నారాయణ లు ప్రచార వాహనాలను గ్రామంలోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తుండగా గ్రామస్తులు ప్రతిఘటించారు. తమ గ్రామానికి చెందిన కుమార అప్పారావును అకారణంగా కొట్టడంతో బూడి ముత్యాల నాయుడు ప్రచార వాహనాలు గ్రామంలోకి అడుగుపెట్టనివ్వలేదని సర్పంచ్ ఎరుకినాయుడు తెలిపారు. పోలీసులు మాత్రం ఏ పార్టీకి చెందిన వాహనాలైనా చౌడువాడలోకి అనుమతించేది లేదని స్పష్టం చేశారు. ఎన్నికలు అయ్యేంతవరకు చౌడువాడ గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

# ఎంపీ గీతను, ఎమ్మెల్యేగా గిడ్డిని గెలిపిద్దాం

**జి.మాడుగుల మే 5.మేజర్ న్యూస్** అరుకు పార్లమెంట్ అభ్యర్థిగా బీ జే పి నుండి పోటీ చేస్తున్న కొత్తపల్లి గీతను పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న గిడ్డి ఈశ్వరిని గెలిపించుకుందామని జి.మాడుగుల మాజీ ఎంపీపీ ఎస్వీ రమణ అన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం మండలంలో విస్తృతంగా పర్యటించి ప్రజలను అవగాహనపరిచారు. నేటి ప్రభుత్వాలు అసమర్థత కారణంగానే గిరిజనులకు సకాలం లో వైద్యం గానీ, విద్య గాని అందటం లేదని ఎస్టి సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించి గిరిజనులకు తీవ్రమైన అన్యాయం చేస్తుందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ వాటన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లు చిత్రీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని అందాల మెక్కించడం కోసం వైసిపి నాయకులు నిజాన్ని దాసి ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ఆదివారం మండలంలోని కర్నికలంక, ఊబల గరువు,



మొండికోట, ఆగంపాడు, మాదేమామిడి, గొడుగుమామిడి సొలభం, గడుతురు, కులుపాడు గ్రామాలను ఆయన పర్యటించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చోడవరంలో కాంగ్రెస్ పార్టీ భారీ బైక్ ర్యాలీ



**చోడవరం, మే 5, మేజర్ న్యూస్ –** చోడవరం పట్టణం నుండి కొత్తకోట వరకు కాంగ్రెస్ పార్టీ ఆదివారం భారీ బైక్ ర్యాలీ , రోడ్ షో నిర్వహించారు. అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి వేగి వెంకటేష్, చోడవరం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి జగతా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన బైకు ర్యాలీకి ప్రజల నుంచి

## ధరలు నియంత్రణలో ఉండాలంటే కాంగ్రెస్ రావాలి

విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా పార్లమెంట్ ,అసెంబ్లీ అభ్యర్థులు మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు రోజుకు ఆకాశాన్ని అంటుతున్నాయని, దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు అల్లాడుతున్నారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కనీసం రోడ్లు వేయలేని స్థితిలో ఉందని, వాహనదారులు తీవ్ర అసౌకర్యంతో ప్రయాణాలు సాగిస్తూ, తరచూ ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రవాణా వ్యవస్థ మెరుగుపరచడం, అభివృద్ధి, సంక్షేమంతో పాటు నిత్యవసరధరల నియంత్రణకు చర్యలు చేపడతామన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించి మన ప్రాంతానికి, రాష్ట్రానికి పూర్వ వైభవం తీసుకురావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్. నూకరాజు, సయ్యపు రెడ్డి సత్యనారాయణ, పులిగా వెంకటరమణ, సిపిఎం నాయకులు ఎస్ వి నాయుడు, నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# హామీలు అమలు పరచ కుంటే తనపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు

**అక్కయ్యపాలెం, మే 5, మేజర్‌న్యూస్:** అంటున్న జెడి లక్ష్మీనారాయణ తాము బాధ్యత కూడిన రాజకీయాలు చేయడానికి వచ్చాము కానీ ఏదో మాయమాటలు అబద్ధాలు చెప్పి ప్రజలను ఏ మార్చడానికి రాలేదని అందుకే మేము ఇచ్చే వాగ్దానాలకు చట్టబద్ధత కల్పించేందుకు 100 రూపాయలు బాండ్ పేపర్ పై రాసి ఇస్తున్నామని జై భారత్ పార్టీ అధ్యక్షులు విశాఖ ఉత్తరం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి వివి (%జీణ%)లక్ష్మీనారాయణ అన్నారు. ఈరోజు సీతమ్మధార పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ ఉత్తర నియోజకవర్గం ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ సమస్యలన్నీ పరిష్కరించి ఉత్తమ నియోజకవర్గం గా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు తన హామీలకు చట్టబద్ధత కల్పించేలా 34 అంశాలతో కూడిన బాండ్ పేపర్ను ఆయన విడుదల చేశారు తమ పార్టీలోని పోటీ చేస్తున్న మిగతా అభ్యర్థులందరూ ఇలాగే తమ తమ నియోజకవర్గం సమస్యలపై బాండ్ పేపర్ పై రాసి హామీ ఇస్తున్నారని ఆయన తెలిపారు. విభజన హామీలు అమలు చేయని రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వని బిజెపికి ఏ విధంగా టిడిపి జనసేన మద్దతు పలుకుతున్నాయని ఆయన ప్రశ్నించారు అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాలలో చేసిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన తన నియోజక వర్గానికి సంబంధించిన సమస్యలపై ప్రస్తావించిన 34 అంశాల్లో ప్రధానంగా గంజాయి బారినుండి యువతను రక్షించడం, నియోజకవర్గం లో అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ధోబిఘాట్ లలో ఆధునీకరణ, కొండవాలు ప్రాంతాలు ప్రజలకు మౌలిక



వసతులు కల్పించడం, నియోజకవర్గం లో నిరుద్యోగ సమస్య లేకుండా చేయటం, విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం, మూసివేసి ఉన్న పోర్టు హాస్పిటలను తిరిగి ఓపెన్ చేసి 30 పడకల గర్భిణీ స్త్రీ ల ఆసుపత్రిగా మార్చడం, ప్రైవేట్ వ్యక్తులు చేతుల్లో ఉన్న కళ్యాణ మంటపాలను తిరిగి పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం మొదలైన అంశాలు ఉన్నాయి. కావున ప్రజలందరూ మోసపూరిత వాగ్దానాలను నమ్మకుండా డబ్బుకు లొంగకుండా విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని ఎవరైతే తమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయగలరని నమ్మకం కలిగించగలరు వారికే ఓటు వేయాలని ఉత్తుత్తి వాగ్దానాలను నమ్మవద్దని ఆయన ప్రజలను కోరారు

# మున్సిపాలిటీ అభివృద్ధి చేసి చూపిస్తున్నాం.. ఆశీర్వదించండి

## నర్సీపట్నం సిట్టింగ్ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్

**నర్సీపట్నం, మే 5, మేజర్ న్యూస్ :** నర్సీపట్నంలో ప్రధాన రోడ్డు విస్తరణ చేయాలని సంవత్సరం క్రితం నిర్ణయం తీసుకున్నామని, అబీద్ సెంటర్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు మోడల్ రోడ్డు పూర్తి చేసామని, త్వరలోనే రోడ్డు నిర్మాణం పూర్తవుతుందని నర్సీపట్నం సిట్టింగ్ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అన్నారు. ఆదివారం ప్రధాన రోడ్డు పనులు పరిశీలించిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఆది నుండి ఈ రోడ్డు నిర్మాణం ఇష్టంలేని అయ్యన్నపాత్రుడు అనేక అడ్డంకులు కల్పించాడని, ఒత్తిడి తెచ్చి కొంతమంది ద్వారా ఈ అంశాన్ని కోర్టులో వేయించాడన్నారు. అయినా సుమారు 90 మంది వ్యాపారులు 90 అడుగుల విస్తరణకు ఒప్పుకొని సంతకాలు చేసి అభివృద్ధికి సంఘీభావం తెలిపారన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న అయ్యన్నపాత్రుడు ఎన్నోసార్లు రోడ్డు వెడల్పు చేయిస్తానని అనడమే తప్ప పనులు జరగలేదన్నారు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత సాహసోపేత నిర్ణయం తీసుకుని పనులు ప్రారంభించామన్నారు. గడిచిన ఐదేళ్లలో మున్సిపాలిటీలోని వార్డులలో అనేక సిసి రోడ్లు నిర్మించామని, వెంకటేశ్వర స్వామి గుడి నుండి బొడ్డుపల్లి వరకు రూ.6 కోట్లతో చక్కని ట్యాంక్ బండ్ వాతావరణంతో రోడ్డు నిర్మాణంతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టమన్నారు. మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధిని మేధావులు, పెద్దలు పరిశీలించి ఆలోచన చేయాలని కోరారు. మీ అందరి సహకారంతో, మీ



సూచనలు సలహాల మేరకు నర్సీపట్నంను మరింత అభివృద్ధి చేయడానికి నన్ను మరోసారి గెలిపించాలని పట్టణంలోని పెద్దలకు మేధావులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చింతకాయల సన్యాసి పాత్రుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ,పట్టణ వైసిపి అధ్యక్షుడు యాకా శివ, జగనన్న సచివాలయాల కోఆర్డినేటర్ తమరాన శ్రీను, నాయకులు పాల్గొన్నారు

# సీఎం రమేష్ పై దాడిని ఖండిస్తూ నర్సీపట్నంలో బిజెపి నిరసన



**నర్సీపట్నం, మే 5, మేజర్ న్యూస్ :** అనకాపల్లి కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ పై జిల్లాలోని మాడుగుల నియోజకవర్గంలో శనివారం జరిగిన రాళ్ల దాడిని ఖండిస్తూ నర్సీపట్నంలో బిజెపి శ్రేణులు నిరసన తెలిపారు. ఆదివారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నియోజకవర్గ కన్వీనర్ తమరాన ఎర్రంనాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎర్రంనాయుడు మాట్లాడుతూ, రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పోటీ చేస్తున్న ఒక ఎంపీ అభ్యర్థిపై రాళ్లదాడి చేయడం ప్రజాస్వామ్యానికి తీరని మచ్చ అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం రమేష్ గెలుపు ఖాయమనే అక్కసుతో ఇటువంటి దాడికి తెగబడ్డారన్నారు. ఇటువంటి దాడులను ప్రజాస్వామిక వాదులు అందరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్ వెలగా జగన్నాథం, సీనియర్ నాయకులు అడిగర్ల రాంబాబు, గొంప బాబా, కాళ్ల సుబ్బారావు, చిందాడ నూకేశ్వరరావు, పారుపల్లి శ్రీనివాస్, మర్రి నాయుడు, చుక్కల రాంబాబు, పల్లా గోవింద్, నున్న నాగేష్ తెలుగుదేశానికి చెందిన మాజీ కౌన్సిలర్ రావాడ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రచార వాహనాలను అడ్డగించిన కూటమి శ్రేణులు

## - చౌడువాడలో ఉద్రిక్తత

**దేవరాపల్లి / కె.కోటపాడు మే 5 మేజర్‌న్యూస్:** తమ గ్రామంలో వైకాపాకు చెందిన ఎటువంటి ప్రచార వాహనాలు తిరగడానికి వీలులేదని చౌడువాడ గ్రామస్తులు ఊరి పొలిమేరలోనే ఆ వాహనాలను నిలిపివేశారు. ఆదివారం మండలంలోని అతి పెద్దదైన చౌడువాడలో వైయస్సార్సీపి ఎన్నికల ప్రచార ర్యాలీకి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం తెల్లవారుజామునే నాలుగు ప్రచార వాహనాలు గ్రామంలోకి వస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. చౌడువాడ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త కుమార అప్పారావును ముందు రోజు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు తన సొంత గ్రామం తారువాలో వైకాపా కార్యకర్తలు కొట్టారు. తారువా గ్రామంలో డ్రోన్ కు జండా కట్టి ప్రచారం చేస్తుండగా తమ గ్రామంలో బీజేపీ ప్రచారం చేయటానికి వీలులేదని పార్లమెంటు అభ్యర్థి ఉపముఖ్యమంత్రి అయిన బూడి ముత్యాల నాయుడు ఆ డ్రోన్ ను పగలగొట్టి బిజెపి కార్యకర్తపై చేయి చేసుకున్నారు. ఈ విషయం తెలిసిన అనకాపల్లి పార్లమెంటు బిజెపి అభ్యర్థి సీఎం రమేష్ తమ అనుచరులతో తారువా గ్రామానికి చేరుకున్నారు. సీఎం రమేష్ పై కూడా గ్రామస్తులు దాడి చేసి పలు వాహనాలను ధ్వంసం చేశారు. ఈ క్రమంలో చౌడువాడ సర్పంచ్ దాడి ఎరుకు నాయుడు కారు అద్దాలు కూడా ధ్వంసం అయ్యాయి. ఈ సంఘటనలు దృష్టిలో ఉంచుకుని ఆదివారం చౌడువాడలో వైసీపీ చేపట్టిన ర్యాలీని ఆ గ్రామస్తులు భగ్నం చేశారు. వైసిపి ప్రచార వాహనాలను అడ్డుకున్న క్రమంలో పెద్ద ఎత్తున సిఆర్పిఎఫ్ దళాలు గ్రామానికి చేరుకున్నాయి. అనకాపల్లి డి.ఎస్.పి అప్పలరాజు చోడవరం,



కే కోటపాడు సిఐలు శ్రీనివాసరావు, స్వామి నాయుడు గ్రామస్తులను ఎంత బ్రతిమలాడిన గ్రామంలోకి వాహనాలు రావడానికి వీలులేదని భీష్మించుకు కూర్చున్నారు. ఒక దశలో గ్రామస్తులపై లాఠీచార్జి చేసినా బెదరలేదు. చేసేది లేక పోలీసులు వైసీపీ వాహనాలను వెనక్కి పంపించివేశారు. గ్రామానికి చెందిన వైసిపి నాయకులు దాట్ల శివాజీ రాజు , రాజేష్ , రొంగలి సూర్య నారాయణ లు ప్రచార వాహనాలను గ్రామంలోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తుండగా గ్రామస్తులు ప్రతిఘటించారు. తమ గ్రామానికి చెందిన కుమార అప్పారావును అకారణంగా కొట్టడంతో బూడి ముత్యాల నాయుడు ప్రచార వాహనాలు గ్రామంలోకి అడుగుపెట్టనివ్వలేదని సర్పంచ్ ఎరుకినాయుడు తెలిపారు. పోలీసులు మాత్రం ఏ పార్టీకి చెందిన వాహనాలైనా చౌడువాడలోకి అనుమతించేది లేదని స్పష్టం చేశారు. ఎన్నికలు అయ్యేంతవరకు చౌడువాడ గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

## నేడు దేవరాపల్లి మండల సర్వసభ్య సమావేశం

**దేవరాపల్లి, మే 5 మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన దేవరాపల్లి లో సోమవారం(నేడు ) మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి తెలిపారు. ఉపాధ్యక్షులు 1,2 అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు ఈ సమావేశం ప్రారంభం కానందున్నారు. ఈ సమావేశంనకు మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు హాజరు కావాలని కోరారు. అలాగే మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో అన్నారు



## 16 వార్డు నుంచి జనసేనలో భారీ చేరికలు



**విశాఖపట్నం, మే 5 మేజర్‌న్యూస్:** రోజు తూర్పు నియోజకవర్గం 16 వార్డ్ నుంచి జనసేన పార్టీలో 50 కుటుంబాలు గొలగా రామారావు ఆధ్వర్యంలో జనసేన విశాఖ నగర అధ్యక్షులు , దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారి చేతుల మీదగా కండువా వేసుకొని జనసేన తీర్థం పుచ్చుకున్నారు . జనసేన పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తామని ఈ సందర్భంగా యువకులు తెలిపారు. జై జనసేన నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో జోగ చందు యాదవ్ ,చింటూ యాదవ్ ,మధు యాదవ్ ,వినయ్, అవినాష్ ,రవితేజ, వెంకట్రావు, మురళి, శ్రీను, వినయ్, రాంబాబు, శ్రావణ్, మనోజ్, రాజు, జగదీష్ ,భవాని శంకర్, రమేష్, భరత్, భార్గవ్, శ్రీను తో పాటు పలువురు నాయకులు పార్టీలో చేరారు.

## వాసపల్లికి మద్దతుగా మత్స్యకారులు ఏకం కావాలి
### వైసీపీ సీనియర్ నేత గంపల గిరిధర్



**విశాఖపట్నం మే 5, మేజర్‌న్యూస్:** విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిద్దామని సీనియర్ నేత గంపల గిరిధర్ కోరారు. వాసుపల్లికి మద్దతుగా మత్స్యకారులంతా ఏకం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జీవీఎంసీ 34వ వార్డు పరిధిలోని వాడబలిజ యువజన సేవా సంఘం ప్రతినిధులతో గిరిధర్ ఆదివారం సమావేశమయ్యారు. పేదలకు సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసీపీనే గెలిపించాలని, ఎమ్మెల్యేగా వాసుపల్లిని, ఎంపీగా బొత్స ర%ఝ%న్సీని గెలిపించుకోవాలని కోరారు. సంఘం అధ్యక్షులు దాసరి ఎల్లయ్య, ఉపాధ్యక్షులు సూరాడ రాంబాబు, ప్రధాన కార్యదర్శి వాసుపల్లి దానయ్య, కమిటీ పెద్దలు అంబటి మహేష్, కార్యదర్శి వాసుపల్లి ఎల్లారావుతో గిరిధర్ మాట్లాడుతూ మన కష్టాలు తీర్చేది వాసుపల్లేనన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు గనగళ్ల దాసు, ఈరిపిల్లి శ్రీను, గంగుల గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీ లకు పెద్దపీట
### పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద కుమార్



**విశాఖపట్నం మే 5, మేజర్‌న్యూస్:** మైనారిటీ వర్గాల అభ్యున్నతికి వైసిపి ప్రభుత్వం అవిరిలళ కృషి చేస్తుందని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ చెప్పారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పలు చర్చలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా చర్చ్ లు ఫా స్టర్లు ఆనంద్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మైనార్టీ వర్గాల సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మైనార్టీ వర్గాలందరూ వైసీపీకి మద్దతు తెలపాలని ఆకాంక్షించారు. గత 19 నెలలుగా నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రస్థావించిన ఆయన, నియోజకవర్గంలోని నిరుపేదలకు సొంత నిధులతో పెన్షన్లు, విద్య, వైద్యానికి సంబంధించి నిధులు సహకారం అందించినట్టు గుర్తు చేశారు. ఎటువంటి పదవులు లేకుండానే ఇంత అభివృద్ధి చేసిన తనను ఎమ్మెల్యేగా విజయాన్ని చేకూరిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఆడారి వెంట పలువురు వైసిపి నేతలు ఉన్నారు.

# ప్రజా సంక్షేమనికే ప్రాధాన్యత

కాపులకు వైసీపీ పెద్దాపిట వేసింది

పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారిఆనంద్ కుమార్, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ



**విశాఖపట్నం మే 5, మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనందకుమార్, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి చెప్పారు. కాపులను వైసీపీ ప్రభుత్వం గుర్తించిందని, వారికి పెద్దపేట వేసిందని అన్నారు. ఆదివారం గోపాలపట్నం కుమారి కళ్యాణ మండపంలో జరిగిన కాపు, తెలగ, బలిజ కులాల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని కులాలకు సమాన ప్రాతిపదికన సంక్షేమ పథకాలు అందిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంచి పరిపాలన అందించారని అన్నారు. అన్ని కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఆయా కులాలకు ప్రత్యేక బడ్జెట్ను రూపొందించి వారి అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేశారని చెప్పారు ప్రజా సంక్షేమానికి సంబంధించిన మేనిఫెస్టో అంశాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, వీటిని ఓటర్లకు వివరిస్తూ ఓటును అభ్యర్థించాలని సూచించారు. వైసీపీ విజయానికి కృషిచేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని హామీ ఇచ్చారు. పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, విశాఖ ఎంపీ అభ్యర్థికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నియోజవర్గం లో ఉన్న కాపు తెలగ, బలిజ కులస్తుల సమస్యల పరిష్కారానికి ఎప్పుడు ముందుంటామని, పిలిస్తే పలుకుతామని హామీ ఇచ్చారు. నియోజవర్గం ఇప్పటికే 255 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు ఆడారి గుర్తు చేశారు. అలాగే బడుగు బలహీన వర్గాల వారికి అనేక సంక్షేమ పథకాలు అందించినట్లు వివరించారు. సొంత నిధులతో పెన్షన్లు విద్య, వైద్యానికి సంబంధించిన ఆర్థిక సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు. మంచికి చెడుకు జరుగుతున్న ఈ ఎన్నికల్లో వైసీపీ విజయానికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎన్నికల సహా పరిశీలకులు పేడాడ రమణకుమారి, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరం

## - గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావు వెల్లడి - అధిక సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు



గరుగుబిల్లి, మే 5, మేజర్‌న్యూస్: రాష్ట్ర పౌరగ్రంథాలయశాఖ సంచాలకులు ప్రసన్నకుమార్ ఉత్తర్వులు మేరకు ఉమ్మడి విజయనరం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మి ఆదేశాలు మేరకు మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరము కార్యక్రమం కొనసాగుతోంది. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అధిక సంఖ్యలో వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్నారని శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధు సూద నరావు తెలిపారు. జూన్11 వతేదీ వరకు ప్రభుత్వం వేసవి సెలవులు ప్రక టించిన నేపథ్యంలో ప్రభుత్వ పాఠశా లల్లో చదువుతున్న విద్యార్థులకు ఈవేసవి శిక్షణ శిబిరం కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే సంబంధిత పాఠశాలల ప్రధానో పాధ్యాయులను కలిసి గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు పలు కార్యక్రమాల ను నిర్వహించడం జరుగుతుందని తెలి యజేశామన్నారు. ఈవేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథలు వినుట , పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు, ఆటల పోటీలు, తదితర కార్యక్రమాలను ప్రతిరో జు ఉదయం 8గంటల నుండి మధ్యా హ్నం 12గంటల వరకు నిర్వహిస్తు న్నామని గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావు పేర్కొన్నారు. ఈమేరకు విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరమును సద్వినియోగం చేసు కోవాలని కోరారు.

# టీడీపీలో చేరికల సందడి..



శ్రీకాకుళం, మే 5, మేజర్‌న్యూస్: విశాఖ ఏ కాలనీలోని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కార్యాలయం చేరికలతో సందడిగా మారింది. ఆదివారం ఉదయం తోనంగి గ్రామానికి చెందిన తోనంగి వేణు మాస్టర్, గొండు శ్రీను, ఎర్రంరెడ్డి, ఒమరవెల్లి చిన్న, గోవింద రెడ్డి ఆధ్వర్యంలో రజక సామా జిక వర్గానికి చెందిన 50 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి మారాయి. కూట మి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ వారికి టీడీపీ కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వా నించారు. అదేవిధంగా అంపోలు పంచా యితీ చల్లపేటకు చెందిన మరో 20 కుటుంబాలు గొండు శంకర్ సమక్షంలో పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైకాపా పాలనపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో వున్నారన్నారు. చంద్రబాబు సమర్ధతపై నమ్మకం, సూపర్ సిక్స్ పథకాలకు ఆకార్షితులై పెద్ద ఎత్తున ప్రజలు వైకాపా శ్రేణులు టీడీపీలోకి వస్తున్నాయని తెలిపారు. పార్టీలోకి వచ్చిన వారు చంద్రబాబు ముఖ్యమంత్రి కావడమే లక్ష్యంగా కృషి చేయాలని, నియోజకవర్గంలో కూటమి ఎంపీ అభ్యర్థి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే గా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**శంకర్ ను కలసిన టైలర్స్ అసోసియేషన్ నాయకులు**

కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ను టైలర్స్ అసోసియేషన్ నాయకులు ఆదివారం కలిసారు. వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన గొండు శంకర్ మాట్లాడుతూ, కూటమి మేనిఫెస్టోలో కూడా అదే ప్రతిబింభిస్తుందని అన్నారు. ఎన్డియే అధికారంలోకి వచ్చిన తరువాత టైలర్స్ సమస్యలను పరిష్కరిస్తానని, వారికి అండగా ఉంటానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# రెండవ రోజు భారీ స్థాయిలో బ్యాలెట్ ఓటు



నరసన్నపేట, మే 5, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియశనివారం ప్రారంభమైంది. నరసన్నపేట నియోజక వర్గంలో ఎన్నికల విధులలో పాల్గొనే మొత్తం సిబ్బంది 3647 మందికి గాను శనివారం మొదటి రోజు 781 పిఓలు ఏపీవోలుమంది, రెండవ రోజు ఆదివారం ఓటింగ్ లో 1451 మంది ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ పద్ధతిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. బ్యాలెట్ ఓటు వినియోగముకై ఉద్యోగులు ఉదయం నుండే బారులు తిరిగి ఎండను సైతం లెక్కచేయకుండా ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు. సోమవారం మిగిలిన ఎన్నికల సిబ్బందికి బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, శని ఆదివారాల్లో నిర్వహించిన బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటలకు వరకు సజావుగా కొనసాగిందని నరసన్నపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామ్మోహన్రావు తెలియజేశారు.

# ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నిశాంత్ కుమార్ పర్యవేక్షణలో



పార్వతీపురం, మే 5, మేజర్‌న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలో మొదటి రోజు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ప్రారంభమై కొనసాగింది. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవడంతో ప్రశాంతంగా జరిగింది. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ పర్యవేక్షణలో ఉదయం నుండి పోలింగ్ ప్రక్రియ అన్ని కేంద్రాల్లో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పక్కాగా మొదలయ్యింది. పార్వతీపురం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని, అలాగే వివిధ జిల్లాలకు చెందిన ఉద్యోగులు మన్యం జిల్లాలో పనిచేస్తు ఎన్నికల విధుల్లో భాగస్వామ్యం బాధ్యతలు నిర్వర్తిస్తే వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు స్థానిక ఎస్విడి డిగ్రీ కళాశాలలో ప్రత్యేకంగా ఫెసిలిటేషన్ సెంటర్ ను ఆది సోమవారాలలో ఓటు హక్కు వినియోగించుకునేలా అందుబాటులో ఉంచారు. ఈ కేంద్రాన్ని అరకు పార్లమెంట్ సహాయ ఎన్నికల అధికారిని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, డిఆర్ఓ కేశవ నాయుడు, తదితరులు పర్యవేక్షణ చేపట్టారు. కురుపాం నియోజకవర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రం కురుపాం మోడల్ స్కూల్, పాలకొండ నియోజకవర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల పాలకొండలో ఏర్పాటు చేయగా వాటిని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం పరిశీలించారు. ఆయా కేంద్రాలలో ఈసీ నిబంధనల మేరకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నది లేనిది ఆరువోలను అడిగి తెలుసుకున్నారు.

అన్ని కేంద్రాలలో విద్యుత్ త్రాగునీరు మరుగుదొడ్లు, వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా ఎన్నికల సిబ్బంది పక్కా ప్రణాళికతో ఉండాలని ఆదేశించారు. జిల్లాలోని పాలకొండ కురుపాం పార్వతీపురం సాలూరు నియోజకవర్గం ఆర్వోలు ఐటిడిఏ పిఓ సీతంపేట శుభం బన్సల్, పాలకొండ ఆర్డీవో రిటర్నింగ్ అధికారికి కృప నియోజకవర్గం వివి రమణ, పార్వతీపురం ఆర్డీవో రిటర్నింగ్ అధికారి పార్వతీపురం కే హేమలత, పార్వతిపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రిటర్నింగ్ అధికారి సాలూరు శ్రీ విష్ణు చరణ్ లు ఆయా ఫెసిలిటేషన్ కేంద్రాలను స్వీయ పర్యవేక్షణలో కొనసాగించారు.

# పోలింగ్ ప్రక్రియ పరిశీలించిన కలెక్టర్

## - ఓటింగ్ వేగవంతంగా పూర్తి చేయాలి - పోలింగ్ సిబ్బందికి సూచనలు చేసిన కలెక్టర్



నరసన్నపేట, మే 5, మేజర్‌న్యూస్: నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పరిశీలించినజిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్. పోలింగ్ నిర్వహణ తీరుపై, పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో జాప్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. వేగవంతంగాప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు.

పెరుగుతున్న ఎండ దృష్ట్యా ఓటర్లను అధిక సమయం క్యూ లైన్ లో నిల్చబెట్టే విధంగా కాకుండా ఓటింగ్ ప్రక్రియ వేగవంతంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామ్మోహన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలింగ్ నిర్వహణలో అలసత్వం కూడదని హెచ్చరించారు.

# ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

## పర్యవేక్షించిన జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి



విజయనగరం బ్యూరో, మే 5, మేజర్‌న్యూస్: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ జిల్లా వ్యాప్తంగా తొలిరోజు ఆదివారం ప్రశాంతంగా జరిగింది. జిల్లా కలెక్టర్గా, జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఈ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన రెండు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఆమె సందర్శించారు. ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. క్యూలైన్లు, పోలింగ్ బూత్‌లు, హెల్ప్ డెస్క్‌లను సందర్శించారు. ఎన్నికల ఏర్పాట్లపై ఉద్యోగులను ఆరా తీశారు. పలు సూచనలు చేశారు. క్యూలైన్లలో ఎక్కువ సేపు వేచి ఉండకుండా, ప్రక్రియను వేగంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన వారికి హెల్ప్ డెస్కుల్లో పూర్తి సమాచారాన్ని అందించాలని చెప్పారు. కొంతమంది తమ ఓటు జాబితాలో లేదని చెప్పడంతో, వారికి ఓటు వేసే అవకాశాన్ని కల్పిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఓటుకోసం చేసిన ధరఖాస్తును తప్పుగా నింపడం వల్ల కూడా కొంతమంది ఓట్లు జాబితాలో లేకపోయి ఉండొచ్చునని అన్నారు. అయినప్పటికీ తమ డ్యూటీ నియామక పత్రాలు, గుర్తింపు కార్డులను తీసుకువెళ్లి సంబంధిత నియోజకవర్గంలో ఓటు వేయవచ్చునని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతీ ఉద్యోగి ధరఖాస్తు చేస్తే, పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పిస్తామని, అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే తమ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫెసిలిటేషన్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను కల్పించారు. ఓటు వేయడానికి వచ్చే ఉద్యోగులు ఎక్కడా ఇబ్బంది పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. జిల్లాలోని అన్ని ఫెసిలిటేషన్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు తదితర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఎండను దృష్టిలో పెట్టుకొని మంచినీరు, మజ్జిగ పంపిణీ చేశారు. ఉద్యోగులు ఎక్కడా ఇబ్బంది పడకుండా హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేసి, ఓటర్ స్లిప్పులు, అవసరమైన ఇతర సహాయ సహకారాలను అందించారు. ఎక్కువ సేపు క్యూలైన్లలో వేచి ఉండకుండా, వేచి ఉండేందుకు టెంట్లను, కుర్చీలను ఏర్పాటు చేశారు. ఉద్యోగులు పోస్టల్ ఓటు వేసే విధానాన్ని వివరిస్తూ ఫెక్సీలు, బ్యానర్లను ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. జెఎన్‌టియులో అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్‌తోపాటు పోస్టల్ బ్యాలెట్ జిల్లా నోడల్ అధికారి కె.సందీప్ కుమార్, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణ చక్రవర్తి, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి సుధారాణి, జెడ్‌పి డిప్యూటీ సిఇఓ కె.రాజ్‌కుమార్, ఇతర అధికారులు ఓటింగ్ ప్రక్రియను, ఏర్పాట్లను పర్యవేక్షించారు. జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన విజయనగరం నియోజకవర్గ ఫెసిలిటేషన్ సెంటర్‌ను, రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ పర్యవేక్షించారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా, వేగంగా నిర్వహించే విధంగా పలు ఆదేశాలను జారీ చేశారు. అదేవిధంగా గజపతినగరం, నెల్లిమర్ల, చీపురుపల్లి, బొబ్బిలి, రాజాం, శృంగవరపుకోట నియోజకవర్గ కేంద్రాల్లో కూడా తొలిరోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. ఆయా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు ఫెసిలిటేషన్ కేంద్రాల్లో ఉండి, ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు.

# ప్రశాంతంగా మొదటి రోజు పోస్టల్ బ్యాలెట్

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిశ్రీ



బొబ్బిలి, మే 5, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ప్రశాంతంగా జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో సాయిశ్రీ తెలిపారు. ఈ మేరకు ఆదివారం శ్రీ వేణుగోపాల మున్సిపల్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన ఫఎసఇలఇయఏషన్ సెంటర్ లో అయిదు బూత్ లను ఏర్పాటు చేయడం జరిగిందని రిటర్నింగ్ అధికారి సాయిశ్రీ తెలిపారు. ఈ మెరకు మొదటి రొజు ఆర్వో సాయిశ్రీ, ఏఆర్వో సులోచన తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బొబ్బిలి నియోజకవర్గం లో 2096 పోస్టల్ బ్యాలెట్ లకు గాను మొదటి రోజు 749 మంది వినియోగించుకున్నారు.

# తొలి రోజు పోలైన ఓట్లు 587

## ఈ నెల 8వ తేదీ వరకు ఓటు వేసేందుకు అవకాశం



నెల్లిమర్ల, మే 5, మేజర్‌న్యూస్: సాధారణ ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి సంబంధించి నెల్లిమర్ల నియోజకవర్గ కేంద్రం నెల్లిమర్లలో ఆదివారం పోలింగ్ నిర్వహించారు. స్థానిక సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో ఐదు కౌంటర్లు అందుబాటులో ఉంచారు. మొత్తం 1906 మంది ఓటర్లు ఉండగా తొలి రోజు 587 మంది ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. వారిలో 128 మంది మహిళా ఓటర్లు కాగా మిగిలిన వారు పురుషులు ఉన్నారు. ఇప్పటికీ పోస్టల్ బ్యాలెట్ కోసం నమోదు చేసుకోని ఉద్యోగులు ఈ నెల 8వ తేదీ వరకు నేరుగా ఫెసిలిటేషన్ కేంద్రానికి విచ్చేసి, ఓటు వేసుకునే అవకాశం ఉన్నట్లు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం నూకరాజు తెలిపారు.

# ఎమ్మెల్యే రెడ్డి శాంతి సమక్షంలో వేసిపిలో చేరిక

కొత్తూరు, మే 5, మేజర్‌న్యూస్: పాతపట్నం నియోజక వర్గం కొత్తూరు మండలంలో నేరడి, ఉప్పర పేట, జోగిపాడు, ఆకులతంపర, ఇరపాడుగూడ , గ్రామాల్లో ఎమ్మెల్యే రెడ్డి శాంతి సమక్షంలో దేశం పార్టీ వీడి వైసీపీ లో చేరారు.నేరడి లో 20, జోగిపాడు 15. ఉప్పరపేట 10, ఆకులతంపర 15 ఇరపాడు గూడ లో సుమారు 50 కుటుంబాల వారు దేశంలో చేరారు. వీరిని పార్టీ కండువా వేసి పార్టీ లోనికి ఆహ్వానించారు కార్యక్రమంలో చింతాడ సూర్యనారాయణ, మంగి నరసింహ రెడ్డి, పెదకోట సాదుబాబు, నేరడి యం పి టి సి ప్రతినిధి బోర ఆఫీసురావు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 18న మాడుగుల మోదకొండమ్మ జాతర



**మాడుగుల, మే 5, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి జాతర ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జూన్18వ తేదీన నిర్వహించేందుకు ముహుర్తాన్ని ఖరారు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు తెలిపారు.

ఈ జాతర విషయమై ఆలయం వద్ద కమిటీ సభ్యులతో జాతర తేదీపై సమీక్షించారు. మే 10వ తేదీ ఉదయం 9.30 నిమిషాలకు శతకం పట్టు వద్ద అమ్మవారి రాట ముహుర్తం, 19వ తేదీ ఉదయం 9 గంటలకు, సాయంత్రం 6.15 నిమిషాలకు అమ్మవారి ఆలయం వద్ద చాటింపు కార్యక్రమం జరగనుందన్నారు. మే 21వ తేదీ ఉదయం 9.05 నిమిషాలకు అమ్మవారి ఆలయం నుంచి ఘటాలు బయలుదేరి 10.05 నిమిషాలకు శతకం పట్టు వద్ద కొలువు ఉంచేందుకు ముహుర్తాన్ని నిర్ణయించారు. దీనిపై కమిటీ అంగీకారం తెలిపింది.

# పాడైన మంచినీటి కుళాయిలు వ్యర్ధంగా పోతున్న నీరు

## ప్రజలకు తప్పని ఇబ్బందులు



**వంగర, మే 5, మేజర్‌న్యూస్:** మండే ఎండలకు తాగు నీటికి ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి సమయంలోమంచి నీటి కుళాయిలు పాడై మంచినీటికి ఇబ్బందులు పడుతున్నారు, మండలంలో మెట్ట మగ్గూరు గ్రామ ప్రజలు. ఉన్న కొద్దిపాటి కుళాయిలు పాడై, మంచినీటి బోర్లు చాలావరకూ మూలన చేరిపోయాయి. దీంతో ప్రజలు నీటికోసం ఇబ్బందులు తప్పటం లేదు. ఉన్నకుళాయిలు ద్వారా ఎప్పుడు నీరు వస్తుందో, రాదో తెలియని పరిస్థితులు ఉన్నప్పటికీ పాడైన కుళాయిలను పట్టించుకోవటం లేదు. మండలంలోమెట్ట మగ్గూరు గ్రామంలో ఈ కుళాయిలు పాడై తాగు నీరు బయటకు పోతున్నప్పటకీ పట్టించు కోవటం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామంలో సుమారుగా 1000 పైగా జనాభా ఉన్న ఈ గ్రామానికి ఉన్నటువంటి 24 కుళాయిలు మాత్రమేఉన్నాయి. ఉన్నటువంటి వీటిలో రెండో, మూడో కుళాయిలు గత కొన్ని రోజులుగా పూర్తిగా పాడై వాటిద్వారా గంటో,గడియో ఇచ్చిన నీరు కూడా ప్రజలకు సక్రమంగా అందటం లేదని మండిపడుతున్నారు. పాడై రోజులు గడుస్తు న్నప్పటకీ ఏ ఒక్కరూ పట్టించుకోవటం లేదన్న ఆరోపణలు న్నాయి.ప్రస్తుతం ఉన్నటువంటి ఈ 24 కుళాయిలు ప్రధాన వీదిలో అక్కడక్కడ తప్ప,తతిమా ఎస్సీ,ఎస్టీ,పల్లి,రజక తదితర వీదులకి ఈ కుళ్ళాయిలు లేవు.గత ఐదేళ్లుగా ఈ ప్రభుత్వంలో గ్రామమంతా కుళాయిలు వేస్తామని పాలకులు చెబుతూ వచ్చారే తప్ప ఒక్క కుళాయి నైనా ఈ గ్రామానికి వెయ్యటంలేదు.మెట్ట మగ్గూరు గ్రామానికి ఆనించి గత 13 ఏళ్ల క్రితం 10 కోట్ల రూపాయలతో మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేశారు. మంచినీటి పథకమైతే గ్రామానికి ఆనించి ఏర్పాటుచేసినా,ఈ గ్రామానికి మాత్రం మంచి నీరు అందించినపాపానపోలేదు.ఏదో నామమాత్రంగా 24 మంచి నీటి కుళాయిలు మాత్రమే ఈ గ్రామానికి మంచి నీటి పథకం ఏర్పాటు చేసిన మూడేళ్ళ తదుపరి నాటి ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా మరమ్మతులు నిర్వహించి, ప్రజలకు నీతి కష్టాలు తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# మండిపోతున్న ఎండలు ఎండిపోతున్న పంటలు



**వంగర, మే 5, మెజరన్యూస్:** భగ్గుమన్న మండే ఎండలకు,వర్షాభావ పరిస్థితులు తోడు కావటంతో పంటపొలాల్లో పంటలు మాడి పాడై పోతున్నాయి.గత కొన్ని నెలలుగా వర్షాలు లేక పోవటం, గతంలో ఎన్నడూ లేనంతగా ఉష్ణోగ్ర తలు అమాంతంగా పెరిగి పోయి 44 ఆపై డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదుకావటం తో కళ్లముందే పంటపొలాలు పూర్తిగా ఎండిపోతుందటం వల్ల తీవ్ర నష్టాల కు గురికాక తప్పదనీ రైతులు బోరునవిలపిస్తున్నారు.పంటపొలాల్లో చెఱకు,నువ్వు,పెసర, వరి చేలు కు నీరులేక నిప్పుల కొలిమికి పంటలు ఎండిపోతున్నాయి.రోజు,రోజుకుఉష్ణోగ్రతలు పెరుగు ఉంటాయని రైతులు ముందుగా ఊహించి ఉండరేమో మరి. ప్రస్తుతం వాన చినుకుల జాడ లేదు. పంటల సాగుకు పెట్టిన పెట్టుబడి సూర్యుడి ప్రతాపానికి ఆవిరైపోతోంది. ఎండలు మండుతున్నాయి. పంటలు ఎండుతున్నాయి. పైరు ప్రాణాలను కోల్పోతుంటే చూస్తూ ఏమీ చేయలే యలేని తన నిస్సాహాయత కారణంగా రైతు గుండె మండుతోంది. కంట కన్నీరు వర్షిస్తోంది. కానీ కఠిన హృదయం కలిగిన వరుణ దేవుడి మాత్రం కరగడం లేదు. రైతు హృదయ వేదనను తీర్చడం లేదు. మండలంలోని వీవీ ఆర్ పేట, జేకే గుమ్మ డ,రాజుల గుమ్మడ,చిన రాజుల గుమ్మడ, బుషింగి,తలగాం, ఓనెఅగ్రహారం,సంగాం తదితర గ్రామాల్లో చెఱకు పంట,నువ్వు పంటలను వేశారు. అంతే కాకుండా మండలంలో ఉన్నటువంటి 30 గ్రామాల వారు నువ్వు, పెసర,ఉలవ జొన్నతదితర పంటల ను వేశారు. వందలు, వేలాది ఎకరాల్లో రైతులు ఈ పంటలు వేసిన రైతులు ఎండిపోతున్న పంటను చూసి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఒక వైపు వర్షం జాడ లేకపోవడం, మరోవైపు సాగునీటి వనరులున్నప్పటకీ నీటికొరతతో దిక్కుతోచని స్థితిలో రైతులు ఎండిపోతున్నారు. కాపుకొచ్చిన నువ్వు పంట కళ్ల ఎదుట ఎండిపోతుంది. ఇలా రైతన్న ఆశలు ఒక్కొక్కటి ఆవిరి అవుతున్నాయి.పంటలు పరిస్థితి ఈ విధంగా ఉండగా మండు తున్న ఎండలు అగ్నిగుండాలను తలపిస్తున్నాయి. ఉదయం 8 గంటలకు ఇళ్ల నుంచి కాలు బయటపెట్టే అవకాశం ఉండటం లేదు. అంతలా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. సాయంత్రం 6 గంటలు దాటితే కానీ ఎండలు తగ్గడం లేదు. రికార్డ్ స్థాయిలో 44 డిగ్రీలు దాటి టెంపరేచర్స్ నమోదు అవుతున్నాయి. గత రెండు రోజులుగా ఉదయాన్ని ఆకాశం మేఘాలతో ఉండీ విభిన్న వాతావరణం కనిపిస్తోంది.7గంటలు నుండి ఎండలు మండిపోతున్నాయి. మండే ఎండలకు ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. భానుడి ప్రతాపానికి తోడు ఉక్కపోత ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. నిప్పుల కుంపటిలా అయితే గత నెల దినాలుగా ఎండ తీవ్రత పెరుగుతుం డటంతో ఇటు జనాలు అల్లాడి పోతుండగా, పంటలు పొలాల్లోనే మాడిపోతున్నాయి.జనాలు వేసవిలో తగిన జాగ్రత్తలు పాటించకపోతే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మండే ఎండ ధాటికి మధ్యాహ్నం ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. కొందరు ఎండవేడి నుంచి రక్షణ కోసం గొడుగులు, టవల్స్ అడ్డుపెట్టుకోగా మహిళలు చున్నీలను కప్పుకుని తిరుగుతుండడం కనిపిస్తోంది.

# జోరుగా సాగుతున్న సైకిల్ ఎన్నికల ప్రచారం

## - ఊరు ఊరు నుండి క్యూ కట్టిన ప్రజా జనం - జన ఆదరణతో ముందుకు సాగిన బొగ్గు రమణమూర్తి



**శ్రీకాకుళం, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రచారంలో భాగంగా జలుమూ రు మండలం అంధవ రం, రామకృ ష్ణాపురం పర్లాం, మాకివలస, లింగాన్నాయుడుపేట, తిమడాం, దొంపాక, సురవ రం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వ హించి, ఉమ్మడి కూటమి మేనిఫెస్టోను ప్రజలకు వివరించి, మే13న జరుగను న్న సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిం చవలసిందిగా అభ్యర్థించిన ఉమ్మడి కూటమి అభ్యర్థి బగ్గు రమణమూర్తి నియోజకవర్గ, మండలం తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చదవడం మా కిష్టం బిగ్రంధాలయం అంటే ఎంతో ఇష్టం



**తర్లాం, మే 5, మేజర్‌న్యూస్:** చదవడం మా కిష్టం.. గ్రంధాలయం అంటే ఎంతో ఇష్టం అంటూ అటు విద్యార్థులు ఇటు పాఠకులు అంటున్నారు. ఆదివారం స్థానిక గ్రంథాలయంలో చదవడం మా కిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి సి హెచ్ కృష్ణ మూర్తి బాలలకు పురాణ ఇతిహాస కథలు హాస్య కథలు బాల మిత్ర కథలు చదివించి వాటిపైన క్విజ్ పోటిలు నిర్వహించారు.

గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మానసిక ఉల్లాసం ఉత్సాహం కోసం విధిగా గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్య క్రమంలో ఆయనతో పాటు విద్యార్థులు యువత పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయంగా శర్ బత్ పంపిణీ చేసిన సిరి సహస్ర




**విజయనగరం టౌన్, మే 5, మేజర్‌న్యూస్:** ఆదివారం, విజయనగరం కోట జంక్షన్ లో చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ) ఆధ్వర్యంలో వేసవికాలం దృష్టిలో పెట్టుకొని మండుటెండను లెక్క చేయక మానవ శరీరానికి ఎంతో చలవ చేసే వేసవి తాపం నుండి కాపాడే భారతదేశం లో అత్యంత పురాతనమైన కంపెనీ రోహ్ అఫ్జా శర్ బత్ ను ఏర్పాటుచేసి తానే రోహ్ అఫ్జా శర్ బత్ ను పంఫిణీ చేసారు. ఈ సందర్భంగా సిరి సహస్ర మాట్లాడుతూ అతి పురాతన కాలం నుండి మనవ శరీరానికి ఎంతో చలువ చేసే అత్యంత ఖరీదైన రో హ్ అఫ్జా శర్ బత్ మనిషి త్రాగితే ఎంతో చలువ, మేలు కలుగుతుం దని ఆమె అన్నారు. వేసవి ఎండ తీవ్రత అధికంగా ఉందని, ఉష్ణోగ్రతలు అత్యధికముగా నమోదవుతున్నాయని వడ దబ్బకు గురి కాకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకో వాలని సీరమ్మ సూచించారు. ఐతే మండు టెండలనైనా భరించి బ్రతుకు బండిని లాగే ప్రజలు అనేకం నిత్యం ఎండల్లో తిరుగు తూ ఉంటారని అటువంటి వారికి గుక్కెడు చల్లని నీళ్లు అందిస్తే వారి ప్రాణాలు తెప్పరి ల్లుతాయని అన్నారు. అందుకే అవకాశం ఉన్న వాళ్ళు తమ తమ ప్రాంతాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని సిరమ్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షులు తోట వాసు, సోల్జర్స్ సభ్యులు శివ, జగదీశ్, అభిరామ్, హేమంత్, దక్షిణామూర్తి, భాస్కర్, శివరామ క్రిష్ణ, సాయి, చిన్న, నవీన్, రాము, సుదీర్, మంత్రి, పవన్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో ఆదివారం భక్తులతో

# కిక్కిరిసిన నూకాంబిక ఆలయం



**అనకాపల్లి, మే 5, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లిలో గవరపాలెం లోవెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో కొత్త అమావాస్య మహోత్సవాల్లో భాగంగా నాలుగవ ఆదివారం అధిక సంఖ్యలు భక్తులు అమ్మవారి తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం తరపున మజ్జిగ చలివేంద్రాలను పంపిణీ చేశారు. దేవస్థానం ఆవరణలో వంటలు వండుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో క్యూ లైన్ లో భక్తులకు త్రాగునీరు , ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని ఆలయ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్, భక్తులు తదిరులు పాల్గొన్నారు.

# కార్ల్ మార్క్స్ ఆశయాల కోసం పోరాడుదాం

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు



**అనకాపల్లి, మే 5, మేజర్‌న్యూస్:** కార్క్ మార్క్స్ 206వ జయంతి సందర్భంగా అనకాపల్లి సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ పెట్టుబడిదారునికి అత్యధిక లాభాలకు కారణమైన శ్రామికులచే ఉత్పత్తి చేయబడిన 'అదనపు విలువ'ను ప్రప్రథమంగా మార్క్స్ పేర్కొన్నాడు. సరుకులు ఉత్పత్తి, చెలామణి, వినియోగం సందర్భంగా అదనపు విలువ ఏర్పడటం, శ్రమ దోపిడీలను విశ్లేషించి నిరూపించాడు. ఆ దోపిడీని రద్దు చేయడం ద్వారానే శ్రామికవర్గం విముక్తి సాధిస్తుందని వివరించాడు. పెట్టుబడిదారుల వర్గం కార్మిక వర్గ శ్రమ శక్తిని దోపిడి చేస్తుందని, కార్మికుల తమ శ్రమ ఫలితం కోసం కార్మికులు ఐక్యమై పోరాడాలని పిలుపుచ్చారు. దోపిడీ కి గురువుతున్న కార్మిక వర్గం విముక్తి కోసం రాజీ లేని పోరాటాలు చేయాలని చెప్పారు.

కార్క్ మార్క్స్ ఆశయాల కోసం కార్మిక వర్గ పోరాటాలకు సిద్ధం కావాలని దొరబాబు కోరా

# ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం

## ముగ్గురు అధికారులకు షోకాజ్ నోటీసులు



**నరసన్నపేట, మే 5, మేజర్‌న్యూస్:** ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించిన కారణంగా ముగ్గురు ఉన్నతాధికారులపై చర్యలకు ఉపక్రమిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. నరసన్నపేటలో శనివారం ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల ప్రక్రియలో గందరగోళ పరిస్థితులకు తావివ్విన కారణంగా వారికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు, 24 గంటల్లో నోటీసులపై స్పందించి వివరణ ఇవ్వాలని ఆదేశించారు. నరసన్నపేట రిటర్నింగ్ అధికారి రామ్మోహన్ రావు, మెప్మా పీడీ, పోస్టల్ బ్యాలెట్ ఫెసిలియేషన్ సెంటర్ ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, సారవకోట తహసిల్దార్ భాగ్యలక్ష్మిలు షోకాజ్ నోటీసులు అందుకున్న ఉన్నారు.

## పెద్ద కరగాం ప్రజలతో

# పంగ బాబాజీ నాయుడు ముఖాముఖి



**నరసన్నపేట, మే 5, మేజర్‌న్యూస్:** గడిచిన ఐదేళ్లలో " ధర్మాన కృష్ణ దాస్ " కరగాం పంచాయతీ లో సమస్యలను పరిష్కరించలేని కారణంగా వైసిపిని వీడిలో చేరా! పెద్ద కరగాం లోని" ప్రభుత్వ స్కూలు" నేటి వరకు తేరిపించలేని "ధర్మాన కృష్ణ దాస్"...... అలాగే తను రాష్ట్ర డిప్యూటీ సీఎం, రెవెన్యూ శాఖ మంత్రి, అయినప్పటికీ స్మశాన వాటికకు రహదారి సమస్యను పరిష్కరించలేని "ధర్మాన కృష్ణ దాస్" ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి .గనుక అందుకే నేను అభివృద్ధి కోసం టిడిపిలో చేరాను రానున్న రెండు నెలల్లో స్మశాన వాటిక రహదారి సమస్య నేనే స్వయంగా పరిష్కరిస్తాను. బావాజీ నాయుడు మాటలకు హర్షం వ్యక్తం చేసిన కరగాం గ్రామస్తులు.

# ఆల్ ఫ్రీ బాబులు వస్తున్నారు జాగ్రత్త

### మోసం చేసే వారి ఉచ్చులో పడొద్దు
### విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీ

విశాఖపట్నం, మే 4, మేజర్‌న్యూస్:గతంలో ఇచ్చిన హామీలనే అమలు చేయలేక ఐదేళ్లపాటు ప్రజలను వంచించి ఇప్పుడు కొత్తగా ఏదో ఉద్ధరిస్తామంటూ మన ముందుకు వస్తున్న వారికి బుద్ధి చెప్పాలని విశాఖపట్నం పార్లమెంటు అభ్యర్థి శ్రీమతి బొత్స ఝాన్సీ అన్నారు. ఎక్కడెక్కడ అంశాలను కాపీ కొట్టి ఆల్ ఫ్రీ బాబుగా గుర్తింపు పొందిన వాళ్లు మళ్ళీ మన ముందుకు వస్తున్నారని వారి మాయలో పడవద్దని ఆమె హెచ్చరించారు. తూర్పు నియోజకవర్గం లోని వెంకోజీ పాలెం సిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగిన క్రైస్తవ ఆత్మీయ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. మన ఓటు చాలా విలువైనదని గతంలో దాని సద్వినియోగపరుచుకుని జగన్మోహన్ రెడ్డి గారి పాలన తెచ్చుకున్నా మని, ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించి అందరి సంక్షేమం కాంక్షించే జగనన్న పాలననే తెచ్చుకుందాం అని అన్నారు. విశాఖ పరిపాలన రాజధాని అయితే ఉత్తరాంధ్ర



వెనుకబాటుతనం దూరమవుతుందని,అది సాకారం కావాలంటే ఇక్కడే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తాను అన్న జగన్మోహన్ రెడ్డి గారికి మనమంతా అండగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. పార్లమెంటు అభ్యర్థిగా



పోటీ చేస్తున్న తనకు,తూర్పు నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి ఎం వి వి సత్యనారాయణకు ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఆత్మీయ కలయిక సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## ఎండాడ చర్చిలో గంటా రవితేజ



ఎండాడ, మే 5, మేజర్‌న్యూస్:ఇంటర్నేషనల్ స్పీకర్ శామ్యూల్ కర్మోజీ ఆధ్వర్యంలో ఎండాడ సెంటర్ చర్చ్ లో ఆదివారం క్రైస్తవుల సమావేశం జరిగింది. భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ పాల్గొన్నారు. భీమిలి ఎమ్మెల్యేగా 2014-19 మధ్యలో గంటా శ్రీనివాసరావు రూ.3,800 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో భీమిలి ఎమ్మెల్యేగా మళ్లీ పోటీ చేస్తున్న గంటా శ్రీనివాసరావుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడాలని కోరుకుంటూ చర్చిలో ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో చర్చి సభ్యుడు టీడీపీ నాయకుడు బలగ సుధాకర్ పాల్గొన్నారు

## 31వ వార్డు లో వంశీకృష్ణ సతీమణి పద్మజా విశేష స్పందన



విశాఖపట్నం, మే 4, మేజర్‌న్యూస్:దక్షిణ నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ సతీమణి శ్రీమతి పద్మజా 31వ వార్డు లో డాబాగార్డెన్స్, యల్లమ్మతోట ఏరియా లో గల అపార్ట్మెంట్లను సందర్శించి ఎన్నికల ప్రచారం చేశారు, పద్మజ గారికి విశేష స్పందన లబించింది, అపార్ట్ మెంట్ వాసులందరు అందరు ప్రభుత్వం మారాల్సిన అవసరం ఉంధని ఉమ్మడి అభ్యర్థికే తమ ఓటు అని హామీ ఇచ్చారు ,ఈ ప్రచారంలో 31 వార్డు జనసేన వార్డు అధ్యక్షులు రూప, జనసేన నాయకులు గోపి, కనకవల్లి మరి జనసేన, టీడీపీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బీమా సమస్యలపై శ్రీభరత్‌కు విజ్ఞప్తి



విశాఖపట్నం, మే 5, మేజర్‌న్యూస్ : బీమా రంగంలో అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని టీడీపీ ఎంపీ అభ్యర్థి ఎం. శ్రీభరత్‌ను ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ కోరింది. ఈ మేరకు ఆదివారం ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐసీఈయూ) విశాఖ అధ్యక్షులు ఎం.కామేశ్వరి, ప్రధానకార్యదర్శి జి వరప్రసాద్, ఎ. రామకృష్ణ రావులతో పాటు సిటి యూనిట్స్ నాయకత్వం శ్రీభరత్‌ను కలసి విజ్ఞాపన పత్రం అందజేసింది. జీవిత బీమా ప్రీమియం పై జీఎస్టీ ఎత్తివేయాలని, పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగింపును అడ్డుకోవాలని కోరారు. దీనికి శ్రీభరత్ సానుకూలంగా స్పందించినట్టు యూనియన్ ఒక ప్రకటనలో తెలిపింది.

## రాష్ట్రంలో చోడవరం నియోజకవర్గానికి ఎక్కువ నిధులు మంజూరు

### ఎమ్మెల్యే ధర్మశ్రీ



రావికమతం మే 5 మేజర్ న్యూస్ : రాష్ట్రంలో చోడవరం నియోజకవర్గం జగన్మోహన్ రెడ్డి ప్రాధాన్యత ఇచ్చి అత్యధిక నిధులు మంజూరు చేశారని ఎమ్మెల్యే ధర్మశ్రీ తెలిపారు. ఆదివారం మండలంలో తోటకూర పాలెం, తట్టబంద, గొంప తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో నిర్వహించిన రోడ్ షోలో ధర్మశ్రీ మాట్లాడుతూ చోడవరం నియోజకవర్గం లో దాదాపు అన్ని రోడ్లు తారు రోడ్లుగా మార్చమన్నారు. ప్రతి గ్రామములో దేవాలయాలను టిటిడి నిధులతో అభివృద్ధి చేశామని తెలిపారు. వర్గాలకు,కులాలకు, అతీతంగా అందరికీ నవరత్నాలు మంజూరు చేసేమని వివరించారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం తో పాటు పక్క ఇల్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేసామని చెప్పారు. మూతపడే దశలో ఉన్న గోవాడ చెరుకు ఫ్యాక్టరీ కి ముఖ్యమంత్రి ఆర్థిక సాయం చేసి ఆదుకున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు అమలు సాధ్యం కానీ హామీలను గుప్పిస్తున్నప్పటికీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుగుణంగా అమలు చేయగల పథకాలను మాత్రమే మేనిఫెస్టోలో జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారని చెప్పారు .ఒడ్డు దాటాక తెప్ప తగలేసే మనస్తత్వం జగన్ రెడ్డి కాదన్నారు. ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు అమలు చేసే వ్యక్తి అన్నారు. ప్రలోభాలకు గురికాకుండా వాస్తవాలను గ్రహించి విజ్ఞులైన ఓటర్లు మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి గాను ఎమ్మెల్యేగా తనని గెలిపించాలని కోరారు.

## వైసిపి లో భారీ చేరికలు



భీమునిపట్నం, మే 05, మేజర్ న్యూస్ : భీమిలి అవంతి కార్యాలయంలో వైసిపి భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో పద్మనాభం మండలం, తునివలస , అనంతవరం గ్రామాలకు చెందిన పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు సుమారు 500 మంది వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. పద్మనాభం ఎంపిపి కంటుభుక్త రాంబాబు, జెడ్పీటీసీ సుంకర గిరిబాబు అధ్వర్యంలో తునివలస కు చెందిన టిడిపి నాయకులు అల్లు అప్పలరాజు, నలుగురు వార్డు సభ్యులు, కశిరెడ్డి సురేష్, సబ్బవరపు రామారావు అధిక సంఖ్యలో కార్యకర్తలు వైసిపిలోకి చేరారు.

## విశాఖ శ్రీ శారదా పీఠంలో ఘనంగా మహా పూర్ణాహుతి

### రెండు రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక యాగములు
### మహా పూర్ణాహుతితో యాగ పరిసమాప్తి
### విశేష సంఖ్యలో హాజరైన భక్తులు
### భక్తులకు స్వామివారి అనుగ్రహ భాషణం



విశాఖపట్నం, మే 4, మేజర్‌న్యూస్:విశాఖ శ్రీ శారదా పీఠంలో రెండు రోజుల పాటు జరిగిన హెూమాలు ఈ రోజు మహా పూర్ణాహుతితో ముగిశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 8 గంటలకు శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం హెూమ ప్రక్రియ సాంప్రదాయబద్ధంగా, వేద పండితుల మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా జరిగింది. పీఠ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక భావం సంతరించుకుని అమ్మవారి నామ స్మరణతో ప్రతిధ్వనించింది. పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారి ఆధ్వర్యంలో ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ హెూమాలు నిర్వహించారు. అనంతరం పీఠాధిపతులు భక్తులకు అనుగ్రహ భాషణం చేస్తూ ఎండలు తీవ్రత, వడగాల్పులు ఎక్కువగా ఉన్నప్పటికీ కూడా ఋత్వికులు వేడి తాపానికి చలించకుండా యాగాన్ని పూర్తి చేసినందుకు చాలా సంతోషంగా ఉందని స్వామివారు తెలిపారు. మన ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా విశాఖపట్నం లో మాత్రమే ఉన్న రాజశ్యామలా అమ్మవారి దేవాలయం ఎంతో ప్రసిద్ధి చెందిందని పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు అన్నారు. దర్శనం చేసుకుంటేనే సకల అభీష్టాలు నెరవేరేటటువంటి శక్తి స్వరూపం శ్రీ రాజ శ్యామలా అమ్మవారు అని స్వామి తెలిపారు. అమ్మవారి యొక్క అనుగ్రహంతో దేశము, రాష్ట్రము మరింత అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో యాగాన్ని నిర్వహించామని అన్నారు. యాగంకు వచ్చిన ప్రతి ఒక్కరికి కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలనే కాంక్షతోనే ఈ యాగం నిర్వహించడం జరిగింది అన్నారు. విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఇంతటి పవిత్ర హెూమాలను తిలకించడం తమ అదృష్టమని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆనందం వ్యక్తం చేసారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి పార్టీ రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ సభ్యులు ఆడారి ఆనంద్ మరియు అన్నం రెడ్డి అదీప్ రాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి మరియు పూజ స్వామీజీల ఆశీస్సులు అందుకున్నారు

## సామాన్యుడికి ఒక్క ఛాన్స్ ఇవ్వండి



అనకాపల్లి, మే 5, మేజర్ న్యూస్: నిత్యం ప్రజల్లో తిరిగి ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న సామాన్యుడికి ఒక్క అవకాశం ఇచ్చి చట్ట సభల్లో పాల్గొనే అవకాశం కల్పించాలని సమాజ్ వాది పార్టీ అనకాపల్లి శాసన సభ నియోజకవర్గ అభ్యర్థి ఒమ్మి వెంకట యాదవ్ అనకాపల్లి ప్రజలను కోరారు. ఆదివారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడచిన 35 ఏళ్లుగా అనకాపల్లి, విశాఖపట్నం పరిధిలో ప్రముఖ రాజకీయ నాయకుల గెలుపుకోసం నావంతుగా సహకరిస్తున్నానని అన్నారు. ప్రతి ఒక్కరూ నన్ను ఓటు బ్యాంకుగానే వాడుకున్నారు అని నాయకుడిగా ఎదగనివ్వలేదని, ఒక అఖిలేష్ యాదవ్ మాత్రమే నన్ను గుర్తించి ఎంఎల్ఏ అభ్యర్థిగా అవకాశం ఇచ్చి సమాజ్ వాది పార్టీ నుంచి బీ ఫారం ఇచ్చారని అన్నారు. బొట్టా మధు యాదవ్, పాసం వెంకటేశ్వరరావు, పలువురు స్నేహితుల ప్రోత్సాహంతో సామాన్యుడిగా పోటీలో నిలుచున్నాను అన్నారు. ఎందరో నాయకులు వచ్చి వెళుతున్నారు గాని అనకాపల్లి సమస్యలను పట్టించుకోవడం లేదని, సమస్యల పై అవగాహన ఉన్న నాకు ప్రాధాన్యత క్రమంలో నంబర్ నాలుగులో గల సైకిల్ పంపు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఉత్తరాంధ్రలోని అనకాపల్లి వంటి ప్రశాంత వాతావరణంలో కూడా నేడు యుద్ధ వాతావరణం నెలకొందని అన్నారు. అనకాపల్లిలో ఎందరో రాజకీయ నాయకులు వచ్చి వెళ్లారని ఎన్నడూ ఇటువంటి వాతావరణం అనకాపల్లిలో చూడలేదని, మొన్న చోడవరం, నిన్న తారువ గ్రామాలలో కడప రౌడీలు అల్లర్లు సృష్టించారు అని అనకాపల్లికి దరిద్రం పట్టిందని అన్నారు. పెద ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీలను విభజించి పాలిస్తున్నారని అన్నారు. సామాజిక వర్గాలతో సమావేశాలు తొలిసారిగా నిర్వహిస్తున్నారని, యాదవ నాయకులతో పోటీ చేస్తున్న అభ్యర్థులు సమావేశాలు నిర్వహిస్తున్నారని, మీ మీ సామాజిక వర్గాలతో పెట్టుకోలేదేం అని ప్రశ్నించారు. యువతకు ఉపాధి కల్పించాలని, ఉద్యోగాలు తీసుకురావాలని ఆయన ఈ సందర్భంగా ఆయన కోరారు.

## సందేహాలను శిక్షణ శిబిరాల్లోనే నివృత్తి చేసుకోండి

### దక్షిణ నియోజకవర్గ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున

విశాఖపట్నం, మే 4, మేజర్‌న్యూస్:ఎన్నికల విధుల్లో పాల్గొనే పీవోలు, ఏపీవోలు ఏమైనా సందేహాలుంటే శిక్షణ శిబిరాల్లోనే నివృత్తి చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున సూచించారు. దక్షిణ నియోజకవర్గ పరిధిలో విధుల్లో భాగస్వామ్యమయ్యే పీవోల, ఏపీవోలకు ఏయూ ఫంక్షన్ హాలులో జరిగిన రెండో విడత శిక్షణ శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు సమష్టి కృషి చేయాలని సూచించారు. పోలింగ్ రోజున అప్రమత్తంగా ఉండాలని, ఓపికతో పని చేయాలని పేర్కొన్నారు. విధి నిర్వహణంలో సమయపాలన పాటించాలని సూచించారు. ఓటర్లకు అన్ని విధాలుగా పూర్తి స్థాయిలో సహకారం అందించాలని చెప్పారు. పోలింగ్ సజావుగా



జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో ఎన్.ఐ.సి. డీఐవో చంద్రశేఖర్, అసిస్టెంట్ డీఐవో పాషా, దక్షిణ నియోజకవర్గ ఆర్వో, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఈవీఎంల వినియోగంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

### పశ్చిమ నియోజకవర్గ కమిషనింగ్ పక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్



విశాఖపట్నం, మే 5, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల విధుల్లో భాగస్వామ్యమయ్యే పీవోలు, ఏపీవోలతో పాటు ఇతర అధికారులు ఈవీఎంల వినియోగంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున సూచించారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలోని ఆదివారం జరిగిన పశ్చిమ నియోజకర్గ ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను ఆర్వో హుస్సేన్ సాహెబ్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ల పనితీరు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీవీప్యాట్లు ప్రింటయ్యే తీరు.. ఇతర ప్రక్రియలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అభ్యర్థుల పేర్లు, గుర్తులు అప్ లోడింగ్ విధానం గురించి అడిగి తెలుసుకున్న ఆయన ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి అంశంపైనా విధుల్లో భాగస్వామ్యమయ్యే వారంతా పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని, ఏమైనా సందేహాలుంటే శిక్షణ సమయంలోనే నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. ఆయనతో పాటు పశ్చిమ ఆర్వో హుస్సేన్ సాహెబ్ ఇతర అధికారులు ఉన్నారు. మొత్తం 288 ఈవీఎంలకు కమిషనింగ్ జరిగినట్లు పశ్చిమ నియోజకవర్గ ఆర్వో తెలిపారు

## 6, 7,8 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

### -అనకాపల్లి ఆర్వో జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి



అనకాపల్లి, మే 5, సూర్య ప్రతినిధి: సోమవారం నుండి 6 7 8 తేదీలలో జరిగే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ లో అర్హులందరూ పాల్గొనాలని అనకాపల్లి ఆర్ఓ జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి పిలుపునిచ్చారు. అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ పర్సనల్ అత్యవసర సర్వీసుల వారికి పోస్టల్ బాలెట్ ఓటింగ్ నిర్వహించుటకు జి.వి.ఎం.సి. బాలుర హై స్కూల్,28 వార్డు గవరపాలెం (చిన్న హై స్కూల్) లో సౌకర్య కేంద్రం ఏర్పాటు చేయబడిందని ఆమె తెలిపారు. ఈ బ్యాలెట్ ఓటింగ్ 6 7 8 తేదీలలో ఉదయం 7గం.ల నుండి సాయంత్రం గం.6ల వరకు మూడు రోజులు పాటు జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు వ్యవసాయ సర్వీసుల ఉద్యోగులు వినియోగించుకోవలసిందిగా ఆమె కోరారు. జెసి వెంట కసింకోట తాసిల్దార్ మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ తీర్థం పుచ్చుకున్న టిఎన్టియుసి నాయకుడు దేవాడ అప్పలరాజు

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్

విశాఖపట్నం, మే 5, మేజర్‌న్యూస్:పశ్చిమ నియోజకవర్గం టిఎన్టియుసి నాయకుడు దేవాడ అప్పలరాజు వైసీపీ పార్టీలో తీర్థం పుచ్చుకున్నారు. పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత 27 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో వివిధ స్థాయిల్లో పదవుల నిర్వహించి, పార్టీ కోసం కష్టపడి పని చేశామని, అయినాపార్టీ లో విలువ లేదని అన్నారు. పార్టీ కోసం కృషి చేసిన నాయకులు కార్యకర్తలు అంటే తెలుగుదేశం పార్టీలో గౌరవం లేదని, అందుకే, వైఎస్ఆర్సిపి పార్టీలో చేరినట్లు తెలిపారు. ట్రేడ్ యూనియన్ కార్మిక నేతగా కార్మికుల పక్షాన నిలబడు తున్న సమయంలో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు ప్రతి విషయంలోనూ అడ్డుపడుతూ చాలా విధాలుగా తమను ఇబ్బందులకు పెట్టేవాడని ఆరోపించారు. మంచికి మారుపేరైన ఆడారి ఆనంద్ కు మార్ నేతృత్వంలో పార్టీలో పని చేయటానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. తనతో పాటు మరికొంతమంది నాయకులు, కార్యకర్తలు వైసీపీ లో చేరానున్నారని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ



పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని స్పష్టం చేశారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి పశ్చిమ నియోజకవర్గంలో వైసిపి జెండా ఎగర వేయడానికి సహకరించాలని కోరారు.

## పరవాడలో జనసేన నాయకుల ప్రచారం



పరవాడ ,మే 5, మేజర్ న్యూస్:ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రాత్రి పరవాడ గ్రామంలో గ్రామ సర్పంచ్ జనసేన నాయకులు సిరిపురపు అప్పలనాయుడు ఆధ్వర్యంలో జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు కి గాజు గ్లాసు గుర్తుపై , మరియు అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ కి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు ఉమ్మడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒత్తిడికి గురికాకుండా ఎన్నికల విధులు

### -జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, మే 5, సూర్య ప్రతినిధి: ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి అధికారులు, ఉద్యోగులకు ఉద్బోదించారు. ఆదివారం జిల్లాలో ఎలమంచిలి, పాయకరావుపేట, నక్కపల్లిలలో జరుగుతున్న పోలింగ్ అధికారుల శిక్షణా తరగతులలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ పట్ల క్షుణ్ణమైన అవగాహన కలిగించుకోవాలన్నారు. మాన్యువల్ ప్రకారం ప్రతీ అంశాన్ని గుర్తించి తగిన విధంగా పోలింగ్ నిర్వహించాలన్నారు. పోలింగ్ కు ముందు, పోలింగ్ జరిగే సమయంలో, పోలింగ్ తరువాత ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుని ఆప్రకారం చేయాన్నారు. ఎటువంటి తడబాటు లేకుండా పై అధికారుల ఆదేశాలననుసరిస్తూ పూర్తి చేయాలన్నారు. క్రమశిక్షణతో విధి నిర్వహణ చేయాలని, ఎటువంటి అనుమానాలకు తావివ్వకుండా సానుకూల దృక్పథంతో ఉండాలన్నారు. అంతకు ముందు అనకాపల్లి గవరపాలెం హైస్కూల్ లో పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను సందర్శించారు. ఎలమంచిలి, నక్కపల్లి డిగ్రీకళాశాలలో వున్న స్ట్రాంగ్ రూమ్లో ఈవీఎం ల కమిషనరింగ్ నక్కపల్లిలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేషన్ సెంటర్ లను పరిశీలించారు. ఈ పర్యటనలో అనకాపల్లి, ఎలమంచిలి, పాయకరావుపేట నియోజకవర్గాల ఆర్వోలు, ఎఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ తో ప్రచారంలో పంచకర్ల



పరవాడ (పెందుర్తి) మే 5 మేజర్ న్యూస్ :కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతాయని పెందుర్తి కూటమి జనసేన అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు అన్నారు .ఆదివారం అనకాపల్లి పార్లమెంట్ కూటమి బిజెపి అభ్యర్థి సీఎం రమేష్ తో కలిసి పెందుర్తి 96 వ వార్డులో బైక్ ర్యాలీతో పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించారు .సందర్భంగా ఒటర్ లను జరగబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేయాలని పంచకర్ల రమేష్ బాబు కోరగా , ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ తనకు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయబోయే సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు . ఎన్నికల ప్రచారంలో టిడిపి నాయకులు పీల శ్రీనివాసరావు పలువురు జనసేన టిడిపి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.